


# తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక





హైదరాబాద్ సంపుటి:06 సంచిక :22 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 27 - సెప్టెంబర్ - 2025


## ఢిల్లీలో ఉన్న మీ బంగ్లా సోదరిని పంపించేయండి... మోదీకి ఒవైసీ ఘాటు కౌంటర్!



బీహార్ ఎన్నికల వేళ వలసదారుల అంశంపై రాజకీయ వేడి

బంగ్లాదేశీలున్నారన్న మోదీ ఆరోపణలను తిప్పికొట్టిన ఒవైసీ

షేక్ హసీనాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు

## 42 శాతం రిజర్వేషన్లు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ...



తెలంగాణ కుల సర్వే నిర్వహించి దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది.

ఎన్నికలకు 42% రిజర్వేషన్లతో వెళ్లడానికి ప్రభుత్వం ముందుకు వెళుతుంది

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం పరిధిలో జరిగే ఎన్నికల్లో ఎవరు జోక్యం చేసుకోకూడదు

కోర్టులకు వెళ్లి మా నోటికాడి ముద్ద లాక్కోవద్దు: మంత్రి పొన్నం

# భారీ వర్షాలపై సీఎం సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు..

- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు సీఎం
- హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం
- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ముఖ్యంగా హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో.. లోతట్టు ప్రాంతాల వారు.. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చింది.. అయితే, రాష్ట్రంలో భారీ వర్షాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు సీఎం.. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు.. ఇక, సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. హైదరాబాద్ లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని సీఎస్‌ను ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

## రాష్ట్ర హోదా కోసం లడఖ్‌లో అల్లర్లు.. సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టు



వాంగ్‌చుక్ ప్రకటనలతో లెహ్‌లో హింసాత్మక ఘటనలు జరిగాయన్న కేంద్రం

వాంగ్‌చుక్‌కు చెందిన 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్' రిజిస్ట్రేషన్ రద్దు

లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్రం చెప్పడాన్ని ఖండించిన వాంగ్‌చుక్

లడఖ్ రాష్ట్రాన్ని సాధించేందుకు ఉద్యమిస్తున్న కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లడఖ్‌లో చోటుచేసుకున్న అల్లర్లకు కారకుడిగా సోనమ్‌ను పేర్కొంటున్నారు.

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన.. బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

బీహార్‌లో ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభం

తొలి దశలో 75 లక్షల మంది మహిళలకు ఆర్థిక సాయం

ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పథకాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ



బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద మిగతా..2లో

## ఆకాశంలో ముగిసిన మిగ్-21 శకం.. 62 ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు

- 62 ఏళ్ల సేవ తర్వాత వైదొలిగిన మిగ్-21 ఫైటర్ జెట్లు
- చండీగఢ్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం
- చివరి విమానాన్ని నడిపిన ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఏపీ సింగ్
- పాక్ ఎఫ్-16ను కూల్చిన ఘనత మిగ్-21దే



- మిగ్-21 స్థానంలో రానున్న స్వదేశీ తేజస్ విమానాలు
- వేడుకకు హాజరైన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## శ్రీలంక జైలు నుండి నలుగురు కాకినాడ మత్స్యకారులకు విముక్తి



ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు 52 రోజుల నిర్బంధం అనంతరం విజయ వంతంగా స్వదేశం చేరుకున్నారు. కె. శ్రీను వెంకటేశ్వర్, కర్రినోకరాజ్ బొర్రియా, చంద నాగేశ్వరరావు, బ్రహ్మంతం అనే నలుగురు మత్స్య కారులు రెండో చేతి ట్రాలర్ కొనుగోలు కోసం నాగపట్టణం వెళ్లారు.

## మదర్సాలో అమానుషం: టాయిలెట్‌లో 40 మంది బాలికల బంధీ.. తనిఖీల్లో బయటపడ్డ దారుణం!



ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో వెలుగుచూసిన ఘటన

అక్రమ మదర్సాపై తనిఖీలకు వెళ్లిన అధికారులకు షాక్

టెర్రస్‌పై ఉన్న టాయిలెట్‌లో 40 మంది బాలికల నిర్బంధం

అధికారులను పైకి వెళ్లకుండా అడ్డుకున్న నిర్వాహకులు

## ట్రంప్‌తో భేటీ తర్వాత... పాక్ ప్రధాని నోట కూడా అదే మాట... భారత్ స్పందన



భారత్‌తో కాల్పుల విరమణలో ట్రంప్ సాయం చేశారని చెప్పిన పాకిస్థాన్

ట్రంప్ వాదనను మొదటి నుంచి ఖండిస్తున్న భారత ప్రభుత్వం

పాకిస్థాన్ సైనిక ఉన్నతాధికారే తమను సంప్రదించారని స్పష్టం చేసిన భారత్

# ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు ఏపీకి

- అమరావతిలో ఇండియా ఇంటర్నేషనల్ లీగల్ యూనివర్సిటీ... శాసనసభలో బిల్లుకు ఆమోదం
- 2025-26 విద్యా సంవత్సరం నుంచే ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం
- స్థానిక విద్యార్థులకు 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం
- ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న నిబంధనల సవరణ
- అసెంబ్లీలో రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి నారా లోకేశ్
- యూనివర్సిటీ కోసం నామమాత్రపు లీజుపై 55 ఎకరాల భూమి కేటాయింపు



ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మక 'ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్' ఏర్పాటుకు శాసనసభ ఆమోదం తెలిపింది. వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచే మిగతా..2లో

## సభకు డుమ్మా కొడితే సీఎంకు తెలిసిపోతుంది.. ఏపీ అసెంబ్లీలో కొత్త అటెండెన్స్ విధానం



- ఏపీ అసెంబ్లీలో సభ్యుల హాజరుకు ఏఐ టెక్నాలజీ వినియోగం
- ముఖాలను గుర్తించి ఆటోమేటిక్‌గా అటెండెన్స్ నమోదు
- సభ్యుల హాజరు వివరాలు నేరుగా సీఎం డ్యాష్‌బోర్డుకు
- పాత పద్ధతిలో రిజిస్టర్‌లో సంతకాలు చేసే విధానానికి స్వస్తి
- ఎమ్మెల్యేలు సభకు డుమ్మా కొట్టకుండా ఉండేందుకే ఈ చర్యలు
- ప్రస్తుతం ప్రయోగాత్మక దశలో కొనసాగుతున్న కొత్త విధానం

## లాజిస్టిక్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం.. వ్యయం తగ్గించడమే లక్ష్యం!



వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది

భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లు అని, జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతం

రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది.

హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు కాబోతున్నాయి.

హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లాజిస్టిక్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.

## శ్రీలంక జైలు నుండి నలుగురు కాకినాడ మత్స్యకారులకు విముక్తి

మొదటి పేజి తరువాయి

తిరుగు ప్రయాణంలో నావిగేషన్ లోపంతో శ్రీలంక సముద్ర జలాల్లోకి వెళ్ళడంతో, ఆగస్టు 4న శ్రీలంక నౌకాదళం వారిని అదుపులోకి తీసుకొని జాఫ్నా జైలులో ఉంచింది. సెప్టెంబర్ 12న జాఫ్నా సివిల్ కోర్టు వారి విడుదలకు ఆదేశాలు ఇచ్చింది. అయితే అధికారిక ఆలస్యాలు, సమన్వయ లోపాల కారణంగా సెప్టెంబర్ 25 వరకు విడుదల జరగలేదు. ఈ సందర్భంగా జాఫ్నా కాన్సులేట్ నిరంతరం ప్రయత్నాలు చేసినా భారత ఏజెన్సీలతో %ఎశ్రీశ్రీవఅవఎిఎం% ఎదురయ్యాయి. చివరికి ఎంపీ సానా సతీష్ బాబు జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ సీఎం సూచనల మేరకు ఆంధ్ర భవన్ కమిషనర్ డా. అర్జా శ్రీకాంత్ ద్వారా విషయాన్ని అత్యవసరంగా తీసుకున్నారు. శ్రీకాంత్ స్వయంగా భారత కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించి, ప్రిన్సిపల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) పంకజ్ వర్మ అత్యవసర చర్యలు తీసుకునేలా చేశారు. శ్రీలంక కోస్ట్ గార్డ్ కమాండర్ దినేష్ జే తో సమన్వయం సాధించడంతో, మత్స్యకారులు సెప్టెంబర్ 26 మధ్యాహ్నం 2 గంటలకు విడుదలయ్యారు. తర్వాత వారిని ఇంటర్నేషనల్ మెరిటైమ్ బౌండరీ లైన్ వద్ద భారత కోస్ట్ గార్డ్ స్వీకరించి, సాయంత్రం 6 గంటలకు మాండపం బేస్ సమీపానికి తీసుకువచ్చింది. ప్రస్తుతం వారు కాకినాడకు బయలుదేరారు. ఈ ఘటనలో త్వరిత కాన్సులర్ జోక్యం, కోర్టు ఆదేశాల అమలు, విభాగాల మధ్య సమన్వయం, భారత్-శ్రీలంక కోస్ట్ గార్డ్‌ల మధ్య సహకారం ఎంత కీలకమో మరొకసారి రుజువైంది.

## మదర్సాలో అమానుషం: టాయిలెట్‌లో 40 మంది బాలికల బందీ.. తనిఖీల్లో బయటపడ్డ దారుణం!

ఉత్తరప్రదేశ్‌లో దారుణమైన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. అక్రమంగా నడుపుతున్న ఓ మదర్సాలో తనిఖీలకు వెళ్లిన అధికారులకు దిగ్భ్రాంతికర దృశ్యం ఎదురైంది. టెర్రస్‌పై ఉన్న ఓ మరుగుదొడ్డిలో ఏకంగా 40 మంది బాలికలను బంధించి ఉంచిన అమానుషం బయటపడింది. అధికారుల రాకను గమనించిన నిర్వాహకులు, బాలికలను దాచిపెట్టేందుకు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, బహ్రైచ్ జిల్లా పరిధిలోని పహల్వారా గ్రామంలో మూడంతస్తుల భవనంలో గత మూడేళ్లుగా ఓ మదర్సాను ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నారని అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో, పయాగ్‌పూర్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్డీఎం) అశ్విని కుమార్ పాండే నేతృత్వంలోని బృందం ఆకస్మిక తనిఖీ చేపట్టింది. తనిఖీ కోసం భవనంలోకి ప్రవేశించిన అధికారులను నిర్వాహకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా పై అంతస్తుకు వెళ్లకుండా నిలువరించారు. దీంతో అనుమానం వచ్చిన అధికారులు, పోలీసుల సహాయంతో పైకి వెళ్లారు. అక్కడ టెర్రస్‌పై ఉన్న ఓ టాయిలెట్‌కు బయట నుంచి తాళం వేసి ఉండటాన్ని గమనించారు. మహిళా పోలీసుల సమక్షంలో ఆ తాళాన్ని పగలగొట్టి చూడగా లోపల ఉన్న దృశ్యం అందరినీ కలచివేసింది. 9 నుంచి 14 సంవత్సరాల వయసున్న సుమారు 40 మంది బాలికలు భయంతో వణికిపోతూ కనిపించారు. వారిని బయటకు తీసుకురాగా, తీవ్రమైన భయాందోళనతో ఎవరూ మాట్లాడలేకపోయారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఎస్డీఎం అశ్విని కుమార్ పాండే స్పందిస్తూ, మదర్సా రిజిస్ట్రేషన్ మరియు దాని చట్టబద్ధతపై నివేదిక ఇవ్వాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ ఖలీద్‌ను ఆదేశించినట్లు చెప్పారు. అయితే, ఈ విషయంపై తమకు ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని, ఒకవేళ ఎవరైనా ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఓ పోలీస్ అధికారి వివరించారు. ఈ ఘటనపై అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ద

## ట్రంప్‌తో భేటీ తర్వాత... పాక్ ప్రధాని నోట కూడా అదే మాట... భారత్ స్పందన

భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక పాత్ర పోషించారని పాకిస్థాన్ చేసిన తాజా ప్రకటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ వాదనను భారత్ మొదటి నుంచి ఖండిస్తూ వస్తోంది. పాకిస్థాన్ అభ్యర్థన మేరకే తాము కాల్పుల విరమణకు అంగీకరించామని, ఇందులో మూడో దేశం ప్రమేయం ఏమాత్రం లేదని స్పష్టం చేసింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ సయ్యద్ అసిమ్ మునీర్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఓవల్ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం పాక్ ప్రధాని కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. “భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు వీలు కల్పించినందుకు ట్రంప్ సాహసోపేతమైన నాయకత్వానికి ప్రధాని ప్రశంసలు తెలిపారు” అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలు, భద్రతా సహకారం వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయని, పాకిస్థాన్‌లో పర్యటించాలని ట్రంప్‌ను ప్రధాని ఆహ్వానించారని తెలిపారు. పాకిస్థాన్ వాదనను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ సైనిక ఉన్నతాధికారే తమ డైరెక్టర్-జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)ను సంప్రదించారని భారత్ ఎప్పటి నుంచో చెబుతోంది. ఈ విషయంపై విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇటీవల పార్లమెంటులో కూడా స్పష్టత ఇచ్చారు. “అప్పటి అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నాకు ఫోన్ చేసి, పాకిస్థానీయులు చర్చ లకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆ తర్వాత పాక్ డీజీఎంఓ మా డీజీఎంఓను సంప్రదించారు. కాల్పుల విరమణ ప్రకటనకు ముందు ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య ఎలాంటి సంభాషణ జరగలేదు” అని జైశంకర్ తేల్చిచెప్పారు.

‘ఆపరేషన్ సిందూర్’ నేపథ్యం:

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన ఘటనకు ప్రతీకారంగా భారత సైన్యం ‘ఆపరేషన్ సిందూర్’ చేపట్టింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా హస్తం ఉందని తేలడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)తో పాటు పాకిస్థాన్‌లోని ముజఫరాబాద్, కోట్లి, రావల్‌కోట్ సహా మొత్తం 9 ప్రాంతాల్లోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై 24 క్షిపణులతో కచ్చితమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో రాడార్లు, యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థలతో పాటు అత్యంత కీలకమైన అవాక్స్ విమానాన్ని కూడా నేల మీదే ధ్వంసం చేసింది. ఈ భారీ ఆపరేషన్ తర్వాతే పాకిస్థాన్ దిగివచ్చి కాల్పుల విరమణ కోసం చర్చలకు సిద్ధపడిందని భారత వర్గాలు చెబుతున్నాయి. ఉగ్రవాదం ఎక్కడి నుంచి వచ్చినా దాడులు కొనసాగుతాయని, ‘ఆపరేషన్ సిందూర్’ ఇంకా ముగియలేదని భారత ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది.

## ఢిల్లీలో ఉన్న మీ బంగ్లా సోదరిని పంపించేయండి... మోదీకి ఒవైసీ ఘాటు కౌంటర్!

బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. అక్రమ వలసదారుల అంశంపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. రాష్ట్రంలో బంగ్లాదేశీ వలసదారులున్నారంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఆరోపణలపై ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా, వ్యంగ్యంగా స్పందించారు. ఢిల్లీలో నివసిస్తున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. గత వారం పూర్నియాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. బీహార్‌లో, ముఖ్యంగా సీమాంచల్ ప్రాంతంలో బంగ్లాదేశీ చొరబాటుదారులున్నారని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు వారికి అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. ఈ ఆరోపణలకు ఒవైసీ నిన్న తనదైన శైలిలో బదులిచ్చారు. “మోదీ గారూ, బీహార్‌లో గానీ, సీమాంచల్ ప్రాంతంలో గానీ ఎలాంటి బంగ్లాదేశీలు లేరు. కానీ, మీ బంగ్లాదేశ్ సోదరి ఢిల్లీలో ఉన్నారు. ఆమెను బంగ్లాదేశ్‌కు పంపించండి. వీలైతే ఆమెను సీమాంచల్‌కు తీసుకురండి, మేమే ఆమెను బంగ్లాదేశ్‌లో దిగబెడతాం” అంటూ ఒవైసీ చురకలంటించారు. బంగ్లాదేశ్ ప్రధాని పదవి నుంచి వైదొలిగిన తర్వాత 2024 ఆగస్టు 5న ఢాకా నుంచి వచ్చిన షేక్ హసీనా అప్పటి నుంచి ఢిల్లీలోనే నివసిస్తున్న విషయం తెలిసిందే. ఒవైసీ తన వ్యాఖ్యల్లో పరోక్షంగా ఆమెను ప్రస్తావించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, మైనారిటీల ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఎన్నికల్లో పారదర్శకత కోసమే ఈ సవరణ చేస్తున్నామని, ఈ ప్రక్రియలో నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఓటర్లుగా నమోదైనట్లు గుర్తించామని ఎన్నికల సంఘం చెబుతోంది. ఈ అంశాన్ని ప్రధాని మోదీ తన ప్రచారంలో బలంగా ప్రస్తావిస్తున్నారు. చొరబాట్ల వల్ల దేశంలో జనాభా సంక్షోభం తలెత్తిందని, ప్రతి ఒక్క చొరబాటుదారుడినీ దేశం నుంచి పంపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ప్రధాని వ్యాఖ్యలను ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఖండించారు. “ఒకవేళ బీహార్‌లో చొరబాటుదారులు ఉన్నారనే అనుకుందాం. మరి కేంద్రంలో 11 ఏళ్లుగా, రాష్ట్రంలో 20 ఏళ్లుగా అధికారంలో ఉన్న మీరు ఏం చేస్తున్నారు?” అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉండటంతో, ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో బీహార్ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి.

## రాష్ట్ర హెూదా కోసం లడఖ్‌లో అల్లర్లు.. సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టు

మొదటి పేజి తరువాయి

యువతను ఆయన రెచ్చగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం వాంగ్‌చుక్ చేసిన ప్రకటనల వల్లే లెహ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఆయనపై బెయిలుకు అవకాశం లేని జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అభియోగాలు మోపారు. లడఖ్‌లో జరిగిన అల్లర్లలో నలుగురు మృతి చెందగా, సుమారు 90 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. వాంగ్‌చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే ఈ ఘర్షణలకు కారణమని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. 24 గంటలు గడవకముందే ‘ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్’ రిజిస్ట్రేషన్‌ను హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. ఆ తర్వాత రోజే ఆయన అరెస్టు జరిగింది. మరోవైపు, లడఖ్ ఆందోళనలకు తానే కారణమని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ పేర్కొనడాన్ని వాంగ్‌చుక్ ఖండించారు. అసలు సమస్యను పక్కనపెట్టి తనను బలిపశువును చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సమంజసమైన నిర్ణయం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు ఏపీకి

మొదటి పేజి తరువాయి



ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదే సమయంలో, రాష్ట్రానికి మరిన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఆకర్షించేందుకు వీలుగా నిబంధనలను సరళీకరిస్తూ ప్రవేశపెట్టిన సవరణ బిల్లు కూడా ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. శుక్రవారం శాసనసభలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టారు.

అమరావతి కేంద్రంగా న్యాయ విద్య, పరిశోధనలు

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, “రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ఆంధ్రప్రదేశ్‌కు IIULER ను మంజూరు చేయించారు. ఇందుకు శాసనసభ తరఫున ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం” అని అన్నారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి 55 ఎకరాల భూమిని చదరపు మీటర్‌కు రూపాయి నామమాత్రపు లీజుపై కేటాయించామని వివరించారు. ఈ విశ్వవిద్యాలయం కేవలం న్యాయ విద్యకే పరిమితం కాకుండా, పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత స్థాయి పరిశోధనలకు ఒక ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే గోవాలో ఇలాంటి సంస్థ విజయవంతంగా నడుస్తోందని, దీని పాలకమండలిలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా 20 శాతం సీట్లను స్థానికులకే కేటాయించేలా బిల్లులో నిబంధన పొందుపరిచామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు అమలవుతాయని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్‌కు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ రావడం వల్ల ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. “అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి రప్పించి ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు లభిస్తాయి. ISB తరహాలోనే IIULER కూడా అమరావతి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది” అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అడ్డంకులు దూరం

దీంతో పాటు, రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అడ్డంకిగా మారిన ఓ నిబంధనను తొలగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘ఏపీ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపన, సవరణ బిల్లు’కు కూడా సభ ఆమోదం తెలిపింది. గత వైసీపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఏర్పాటు చేసే ప్రైవేటు విశ్వవిద్యాలయాలు తప్పనిసరిగా ప్రపంచంలోని టాప్-100 గ్లోబల్ వర్సిటీలతో కలిసి జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీని అందించాలనే నిబంధన విధించిందని లోకేశ్ పేర్కొన్నారు. అయితే, యూజీసీ నిబంధనల ప్రకారం ఒక కొత్త విశ్వవిద్యాలయం (గ్రీన్‌ఫీల్డ్ యూనివర్సిటీ) న్యాక్ గుర్తింపు పొందడానికే కనీసం ఆరేళ్లు పడుతుందని, ఈ అనాలోచిత నిబంధన వల్ల రాష్ట్రానికి రావాల్సిన అనేక ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని ఆయన విమర్శించారు. “ఇతర రాష్ట్రాలతో పోటీపడి ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలను ఏపీకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ జాయింట్ సర్టిఫికేషన్ నిబంధనను తొలగిస్తున్నాం. దీనివల్ల రాష్ట్రంలో పరిశోధనలు పెరగడంతో పాటు, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలకు అవసరమైన ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టేందుకు వీలవుతుంది” అని మంత్రి లోకేశ్ వివరించారు. ఈ మార్పుల ద్వారా రాష్ట్రంలో ఉన్నత విద్యలో ప్రవేశాల నిష్పత్తి (ఎన్‌రోల్‌మెంట్ రేషియో) ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో, నవంబర్ 26న బాలల అసెంబ్లీ నిర్వహించాలన్న ప్రతిపాదనకు కూడా సభ ఆమోదం తెలిపింది.

## సభకు దుమ్మా కొడితే సీఎంకు తెలిసిపోతుంది.. ఏపీ అసెంబ్లీలో కొత్త అటెండెన్స్ విధానం

ఏపీ శాసనసభలో ఇకపై సభ్యులు సభకు దుమ్మా కొట్టడం కుదరదు. హాజరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఎమ్మెల్యేలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా పనిచేసే ఫేషియల్ రికాగ్నిషన్ హాజరు విధానాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఈ విధానం ద్వారా సభలో సభ్యులు తమ సీట్లలో కూర్చోగానే, వారి ముఖాన్ని గుర్తించి ఆటోమేటిక్‌గా హాజరు నమోదవుతుంది. ఈ హాజరు నివేదిక నేరుగా సీఎం డ్యాష్‌బోర్డుకు చేరనుండటం గమనార్హం. హైదరాబాద్‌కు చెందిన డ్యురాంక్ టెక్నాలజీ సర్వీసెస్ సంస్థ ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. ప్రస్తుతం దీన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. ఈ టెక్నాలజీ కోసం సభలో ప్రత్యేకంగా పాన్, టిల్ట్, జూమ్ (పీటీజెడ్) కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ముందుగా ప్రతి సభ్యుడి ముఖానికి సంబంధించిన 175 వెక్టార్ పాయింట్లను కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. అనంతరం సభలో ఏర్పాటు చేసిన కెమెరా 180 డిగ్రీల కోణంలో తిరుగుతూ గంటకోసారి సభ్యుల ఫొటోలను తీసి సర్వర్‌కు పంపుతుంది. ఆ ఫొటోలను ముందుగా రికార్డ్ చేసిన డేటాతో సాఫ్ట్‌వేర్ పోల్చి, ఎవరు హాజరయ్యారు, ఎవరు గైర్హాజరయ్యారు అనే జాబితాను క్షణాల్లో సిద్ధం చేస్తుంది. ఇప్పటివరకు సభ్యులు సభా ప్రాంగణం వెలుపల ఉన్న రిజిస్టర్‌లో సంతకాలు పెడుతున్నారు. అయితే, కొందరు సభ్యులు కేవలం సంతకం పెట్టి సభకు హాజరుకావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు ఎమ్మెల్యేలు ఇలాగే చేశారని విమర్శలు వచ్చాయి. ఇటీవల సీఎం చంద్రబాబు మాట్లాడుతున్న సమయంలో సభలో కేవలం 50 మంది సభ్యులే ఉండటంతో ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులంతా తప్పనిసరిగా సమావేశాలకు హాజరుకావాలని, చర్చల్లో పాల్గొనాలని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పాత సంతకాల పద్ధతికి స్వస్తి పలికి, ఈ టెక్నాలజీ ఆధారిత హాజరు విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ఈ విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఎమ్మెల్యేలు సభా కార్యకలాపాలకు తప్పకుండా హాజరుకావాల్సి ఉంటుంది.

## 42 శాతం రిజర్వేషన్లు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ...



హైదరాబాద్: బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రవీంద్రభారతిలో వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ గారి 130వ జయంతి వేడుకల కార్యక్రమంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ..మా నాయకుడు రాహుల్ గాంధీ జిత్నే ఆబాది ఉతిని ఇస్తేదారి అని ఎవరితో వారికంత అని సామాజిక న్యాయం జరగాలని కోరుకుంటున్నారు. తెలంగాణ కుల సర్వే నిర్వహించి దేశానికి రోల్ మోడల్ గా నిలిచింది. తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు కూడా వెనుకడుగు వేయకుండా న్యాయపరంగా చట్టపరంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దళితులకు ,గిరిజనులకు రాజ్యాంగపరంగా ఎంత రిజర్వేషన్లు ఉంటే అంత ఇస్తూ ..బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి పోతే ముందే కోర్టుకు వెళ్లారు. ఈరోజు, రేపు రిజర్వేషన్లపై జీవో వస్తుంది.. ఎన్నికలకు 42% రిజర్వేషన్లతో వెళ్లడానికి ప్రభుత్వం ముందుకు వెళుతుంది. రిజర్వేషన్ లు కాపాడుకునే బాధ్యత మనందరిదీ. 42 శాతం రిజర్వేషన్ల తో ఎన్నికలు జరిగితే రాజ్యాధికార దిశగా మనకు ఉన్నత స్థానాలు కలుగుతాయి. అవకాశం వస్తుంది ఆనాడు తెలంగాణ ఏర్పాటుకు కొంత మంది అడ్డంపడితే ఎలా కొట్లాడి సాధించుకున్నాము.. ఈరోజు రిజర్వేషన్లు కాపాడుకోవడానికి మనమంతా ఐక్యంగా ఉద్యమించాలి..అని పొన్నం వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లు అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిది..కాపాడుకునే బాధ్యత మీది. రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్న కోర్టుకు వెళ్లేవారు మా నోటికాడి ముద్దను లాక్కోవద్దు. మేము ఎవరిది గుంజుకోవడం లేదు.. సామాజికంగా చట్టపరంగా పక్కన తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్నటువంటి రిజర్వేషన్లు ఇక్కడ కూడా అర్హత ప్రకారం ఇవ్వాలని కోరుతున్నాం. రిజర్వేషన్లు కాపాడుకునే బాధ్యత మనందరిది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం పరిధిలో జరిగే ఎన్నికల్లో ఎవరు జోక్యం చేసుకోకూడదు. ఎవరైనా అడ్డం వస్తె సామ దాన భేద రెండు చేతులు జోడిస్తున్న..లేదంటే తెలంగాణ ఉద్యమ సమయంలో యూనివర్సిటీకి వ్యతిరేకంగా వెళితే వీపు చింతపండు అయింది. మిమ్మల్ని కోరుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది చారిత్రాత్మక పునాది. రిజర్వేషన్లు అమలు అయితే మన సమస్యలన్నీ నెరవేరుతాయి. విగ్రహం వస్తుంది, నిధులు వస్తాయి, ఉపాధి కల్పన జరుగుతుంది. రాజకీయం ఎవరి బిక్ష కాదు... గ్రామాల్లో మన పరపతి పెంచుకొని విజయం సాధించాలి. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సభలో చర్చించి 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ..అని పొన్నం మాట్లాడారు.

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన.. బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. “ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోంది” అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. “ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తాం” అని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు, కోటికి పైగా జీవికా దీదీలతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆకాశంలో ముగిసిన మిగ్-21 శకం.. 62 ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు

మొదటి పేజి తరువాయి

భారత వాయుసేన చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ముగిసింది. సుమారు 62 ఏళ్ల పాటు దేశ రక్షణలో కీలక పాత్ర పోషించిన చారిత్రాత్మక మిగ్-21 యుద్ధ విమానాలు సేవల నుంచి శాశ్వతంగా వైదొలిగాయి. ఈ సందర్భంగా చండీగఢ్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఈ రోజు అత్యంత భావోద్వేగపూరిత వాతావరణంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్వయంగా మిగ్-21 విమానంలో చివరిసారిగా ప్రయాణించి ఈ శకానికి ముగింపు పలికారు.

**వాటర్ క్యానన్ సెల్యూట్‌తో గౌరవ వందనం**

ఈ వీడ్కోలు కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి తదితర త్రివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ‘పాంథర్స్’ అనే ముద్దుపేరున్న 23వ స్క్వాడ్రన్‌కు చెందిన చివరి మిగ్-21 విమానాలకు సైనిక లాంఛనాలతో వీడ్కోలు పలికారు. విమానాలు ల్యాండ్ అయిన తర్వాత వాటర్ క్యానన్ సెల్యూట్‌తో గౌరవ వందనం సమర్పించారు.

**భారత వాయుసేన సత్తాను ప్రపంచానికి చాటిన మిగ్-21**

1965, 1971 యుద్ధాల్లో పాకిస్థాన్ విమానాలను కూల్చివేసి భారత వాయుసేన సత్తాను ప్రపంచానికి చాటిన మిగ్-21, 1999 కార్గిల్ యుద్ధంలోనూ తనదైన ముద్ర వేసింది. ముఖ్యంగా, 2019 బాలాకోట్ వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్‌కు చెందిన అత్యాధునిక ఎఫ్-16 విమానాన్ని అప్పటి వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ మిగ్-21తోనే కూల్చివేసి చరిత్ర సృష్టించారు. ఈ ఘటనతో మిగ్-21 సామర్థ్యం మరోసారి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**భారత వైమానిక దళం మిగ్-21కు ఘన నివాళి**

ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న స్క్వాడ్రన్ లీడర్ ప్రియా శర్మ, మిగ్-21 నడిపిన చివరి మహిళా ఫైటర్ పైలట్‌గా నిలిచారు. పాత తరం పైలట్లు సైతం ఈ కార్యక్రమానికి హాజరై, మిగ్-21తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఇకపై మిగ్-21 స్థానంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన తేలికపాటి యుద్ధ విమానం ‘తేజస్’ సేవలు అందించనుంది. “ఆరు దశాబ్దాల సేవ, లెక్కలేనన్ని ధైర్యసాహసాల గాథలు, దేశ గర్వాన్ని ఆకాశానికి మోసుకెళ్లిన యుద్ధ అశ్వం” అంటూ భారత వైమానిక దళం మిగ్-21కు ఘన నివాళి అర్పించింది.

## లాజిస్టిక్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం.. వ్యయం తగ్గించడమే లక్ష్యం!

మొదటి పేజి తరువాయి



పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే.. ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లు అని, జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందన్నారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే.. ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై సీఎం అసెంబ్లీలో మాట్లాడారు.‘వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలి. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉంది. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉంది. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుంది. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ అందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది. వస్తు రవాణా తూర్పు కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతం. లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్ లైన్ మార్గం కూడా కీలకంగా మారింది. పైప్ లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుక ఆస్కారం ఉంది. మల్టీమోడల్ ట్రాన్స్ పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుంది. ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తాం’ అని సీఎం చంద్రబాబు చెప్పారు. ‘మలేషియాలో ఈస్ట్, వెస్ట్ కారిడార్‌లో 8 వరుసల రోడ్లు వేశారు. అప్పట్లో వాజ్‌పేయితో మాట్లాడి నెల్లూరు-చెన్నై హైవేను తెచ్చాం. దేశానికి మణిహారంగా గోల్డెన్ క్వాడ్రిలేటరల్ ప్రాజెక్టు మారింది. స్థానిక భూములు, ట్రాఫిక్ పరిస్థితులు చూసి రోడ్లు వేస్తాం. హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం. హైవేల్లో రూ.లక్షన్నర కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. రైల్వే డబుల్ లైన్లను నాలుగు వరుసలుగా మార్చే అవకాశం ఉంది. రైల్వేలో హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగుతున్నాయి. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు కాబోతున్నాయి. మన రాష్ట్రంలో రైల్వేలో 145 రకాల పనులు జరుగుతున్నాయి. మేం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభించాం’ అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# చాకలి ఐలమ్మ నేటి తరం మహిళలకు ఆదర్శం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:** చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శం అని, ఆడవారు అంటే అభలలు కాదు ఆది పరశక్తి అని రుజువు చేసిన దీర మహిళా సాకాలి ఐలమ్మ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై ఓబీసీ మోర్చా నాయకులతో కలిసి వినాయక్ నగర్ విగ్రహాల పార్క్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, పెత్తందారులు బడుగు, బలహీన వర్గాల ప్రజలను వెట్టిచాకిరీ చేపిస్తు బానిసలుగా చూస్తున్న రోజుల్లో చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి అంటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ ముఖ్ ను ఎదిరించిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. రాణి రుద్రమ్మ పౌరుషన్నిపాలు పంచుకున్న ఓరుగల్లు ముద్దు బిడ్డ సాకాలి ఐలమ్మ ఆనాడు ఆమె పండించిన పంటను దొర గుండాలు అక్రమంగా తీసుకెళ్తుంటే ఎదురు తిరిగి గుండాలను తరిమి కొట్టిన ఆమె విజయం తెలంగాణలో భూ పోరాటానికి నాంది పలికెల చేసిందన్నారు. ఆడవాళ్లు అంటే వంటింటి కుందేళ్లు అనుకునే సమాజంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్ తెచ్చి యావత్ మహిళా లోకాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో బిజెపి పనిచేస్తుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ లో ఇద్దరే మహిళలు ఖురేషి,వ్యోమిక ఉగ్రస్తావరాలను ద్వాంసం చేసి భారతీయ మహిళా నారీ శక్తి అంటే ఏంటో ప్రపంచానికి నిరూపించారని అన్నారు. నేటి మహిళలు సాకాలి ఐలమ్మ, రాణి రుద్రమ్మ, ఝాన్సీ లక్ష్మి భాయ్ లాంటి వీర వనితల పోరాట స్ఫూర్తితో వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అవరోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నాగోళ్ళ లక్ష్మినారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు స్వామి యాదవ్, గిరి బాబు, నాగరాజు, బుస్సాపూర్ శంకర్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వీరనారి చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి యువ తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ధిక్కార స్వభావాన్ని చాటి చెప్పాయని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ యోధురాలికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనమని, వీరనారి చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్, మాజీ మునిసిపల్ చైర్మన్ పండిత్ పవన్, పిఎసిఎస్ చైర్మన్ కాపెల్లి చిన్న ముత్తెన్న, డిసిసిబి డైరెక్టర్ వాసు, ఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్, కౌన్సిలర్ హన్మాండ్లు, పట్టణ యూత్ అధ్యక్షులు విజయ్, నాయకులు జిమ్మి రవి, జితేందర్, సాయినాథ్, ఫాయీమ్ భాయ్, కొట్టాల మోహన్, నారాయణ, చిక్కు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధెట్కర్యశాలి చాకలి ఐలమ్మ అని ఆర్మూర్ బి.అర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేంధర్ అన్నారు. శుక్రవారం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జన్మదినం సందర్భంగా బి.అర్.ఎస్ నిజామాబాదు జిల్లా అధ్యక్షుడు, మాజీ అర్మూర్ శాసన సభ్యులు ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు అర్మూర్ బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు ఆర్మూర్ బి.అర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేంధర్ ఆధ్వర్యంలో అర్మూర్ గుండ్ల చెరువు వద్ద ఐలమ్మ విగ్రహహానికి పూలమాలలువేసి ఘనంగా ఐలమ్మ జన్మదినం జరిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు పృథ్వి, సీనియర్ నాయకులు నచ్చు చిన్నారెడ్డి, సత్యం, ఇంద్ర పురం విజయ్, అగు క్రాంతి, మైనార్టీ నాయకులు లతీఫ్, రైమత్ భాయ్, హర్షద్, శ్రీకర్, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130 జయంతి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు (మాజీ సర్పంచ్) కౌన్సిలర్, మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130 జయంతి వరికి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాదుగుల జంగయ్య, బంగారు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# యువత లక్ష్యసాధనకు ఛత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకోవాలి!

## ఎమ్మెల్యే ఏలేటి...



**అక్షరవిజేత మామడ:** ప్రతీ యువకులు నమ్మిన సిద్ధాంతం కోసం నడుం బిగించి ముందుకు నడవాలని,వీరత్వానికి ఛత్రపతి మహరాజ్ ప్రతీక అని యువత లక్ష్యసాధనకు శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం ధర్మం కోసం ఎంతగానో ఛత్రపతి పోరాటం చేశాడని, అలాగే, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. తదనంతరం మండల కేంద్రం లో కొమురం భీమ్ విగ్రహావిష్కరణకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రామనాథ్, బాపురెడ్డి, మెడిసిమ్మ రాజు, పప్పీసెట్, నవీన్, చిన్నారెడ్డి, నరేష్, శ్రీనివాస్, సమంత్ రెడ్డి, సోయాబ్ రావు, నవీన్ గౌడ్, వెంకటేశ్వరరావు, నరేందర్, చక్రపాణి, లింగారెడ్డి వెంకట్ రెడ్డి, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్ట్ రిమాండ్ కి తరలింపు

## డీఎస్పీ నల్లపు లింగయ్య

**అక్షర విజేత కృష్ణ :** ముగ్గురు నిందితులు రాత్రి వేళల్లో ఇంటి ముందర పార్కు చేసిన బైక్లను దొంగతనం చేసి ఇతర రాష్ట్రాల్లో గుర్తుతెలియని వ్యక్తులకు తక్కువ రేటుకు బైకులను అమ్మి అక్రమ లాభాలు పొందుతూ ఆ డబ్బులను విలాసవంతంగా జల్సాలు చేస్తుంటారని అట్టి నిందితులను మక్తల్ పోలీసులు పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని పత్రికా సమావేశంలో డీఎస్పీ ఎన్ లింగయ్య వివరాలు వెల్లడించారు మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రెహమానియ కాలనీలో ఇంటి ముందు పార్కు చేసిన బైకు దొంగతనానికి గురైందని బిలాల్ ఉర్ రెహమాన్ ఫిర్యాదు పై కేసు నమోదు చేశారు. జిల్లా యోగేష్ గౌతమ్ ఐపీస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎన్ లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి లు దర్యాప్తు ప్రారంభించగా శుక్రవారం మక్తల్ శివారులో వాహనాల తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు రెండు షైన్ బైక్లను తీసుకొని పోతుంటే అనుమానాస్పదంగా కనిపిస్తే పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా వారు A1 కుంచీ కోరం ఎల్లప్ప s/o ప్రసాద్, వయస్సు 33 , మారుతి నగర్ ఖైరతాబాద్ హైదరాబాద్ చెందిన వ్యక్తి మరియు %ూ%2 సన్న దుర్గప్ప అలియాస్ దుర్గేష్ s/o



గంగప్ప వయస్సు 36 సం.లు %ూ%3 షంషుద్దీన్ %ం/శీ% మహమ్మద్ వాజిద్, వయస్సు 28 సం.లు , బైక్ మెకానిక్, బసవేశ్వర్ నగర్, సోలాపూర్, యాద్గిరి, కర్ణాటక. వీరు రాత్రి వేళలో ఇంటిముందలో ఉన్న బైకులను తాళాలు విరగొట్టి ఈజీగా బైకులను దొంగతనం చేసి A3 ద్వారా బైకులను అమ్మి డబ్బు సంపాదించేవారు. వీరు బ్లాక్ కలర్ షైన్ బండ్లను ఎక్కువగా దొంగతనలు చేశారు అని, వీరు మక్తల్, మరికల్, కృష్ణా, ఐజ, సైఫాబాద్, హైదరాబాదు లో పలు



బైకులు దొంగతనం చేశారని ఒప్పుకున్నారు అని వారి వద్ద నుండి 05 షైన్ బైక్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ సుమారు 04 లక్షలు ఉంటుందని అట్టి బైక్లను స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు. అలాగే ప్రజలు రాత్రి వేళ్లలో తమ వాహనాలను సురక్షిత ప్రదేశాలలో పార్కు చేయడంతో పాటు డబల్ లాక్స్ సిస్టం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ గారు తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణ ఎస్సై నవీద్ మరియు క్రైమ్ పోలీసులు ఎఎస్ఐ శంకరయ్య, పిసి లు అశోక్, శ్రీకాంత్, శశిధర్, భరత్, సంపత్ లను అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుంది అని డిఎస్పి గారు తెలిపారు.

# చాకలి ఐలమ్మ నూతన విగ్రహ ఆవిష్కరణ

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** శంకరంపేట్ పట్టణంలో తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర మాత సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఈరోజు పట్టణం లోని చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పూలమాల వేసి వారిని స్మరిస్తూ నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ**

ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధెట్కర్యశాలి అని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు శంకరంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# కాగిత శ్రీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు





**అక్షరవిజేత,నక్కపల్లి :** శ్రీ దేవి నవరాత్రి మహోత్సృత్సవాలలో భాగంగా మండలంలోని కాగిత శ్రీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రీ దుర్గా నవరాత్రి మహోత్సవాలు ఆరంభమైన ఐదవ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదుర్గా అమ్మవారి ఆలయానికి చేసిన భక్త జనాలకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తీర్ధ ప్రసాదలు అందజేశారు. నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం అమ్మవారి ఆలయం వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి స్తోత్ర నామాలతో గాణా కచేరి సహా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు



**అక్షర విజేత మరిపెడ :** మరిపెడ మండలంలో గుండెపుడి గ్రామంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా.. కన్నులపండువగా కొనసాగుతున్నాయి. కనకదుర్గా దేవి నిత్య పూజలు అందుకుంటూ రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తూ.. కోరిన కోరికలు తీర్చే ఆది పరాశక్తిగా విరాజల్లుతోంది. అమ్మవారి కటాక్షం కోసం నవరాత్రులపాటు భక్తులు ఉపవాసాలుంటూ.. నిష్టగా పూజలతో అమ్మవారి అనుగ్రహం కోసం పరితపిస్తున్నారు.దేవి నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం కనకదుర్గా దేవీ 'కాళరాత్రి' శాక్తేయానుసారముగా శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులను అనుగ్రహించనుంది. దుర్గామాత కాళరాత్రి స్వరూపాన్ని దాల్చి నల్లగా.. ఎగసిపడుతున్న కురులతో మెరుపు తీగను హారంగా ధరించి భయానకంగా ప్రజ్వరిల్లుతుంది. గాడిదను వాహనముగా చేసుకుని మూడు కళ్లలతో నాలుగు భుజములతో అమ్మవారు భక్తులకు ప్రసన్నమవుతుంది.శ్రీ మహాలక్ష్మీదేవి అవతారాలు అనేవి సంపద, శ్రేయస్సు, అదృష్టం, అందం, సంతానోత్పత్తి, సార్వభౌమత్వం వంటి లక్షణాలను సూచించే ఆమె అనేక రూపాలను తెలియజేస్తాయి. లక్ష్మీదేవి స్వయంగా ఒక అవతారమే, కానీ ఆమె అనేక రూపాల్లో కనిపిస్తుంది. వీటిలో అష్టలక్ష్ములు (ఆదిలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి, ధనలక్ష్మి) మరియు షోడశ లక్ష్మిలు (యశోలక్ష్మి, ధనలక్ష్మి, విద్యాలక్ష్మి మొదలైనవి) ముఖ్యమైనవి.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

## కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.

## మంచాలలో ఘనంగా చాకలిఐలమ్మ జయంతి వేడుకలు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంచాలలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ చీమల జంగయ్య, అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, అంతటి రాజు గౌడ్, చెరుకు నర్సింహా, అశ్వల బాలరాజు, శ్రీనివాస్ నాయక్, పాండాల శ్రీనివాస్, మొగిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాలక్ష్మి అలంకారంలో







ఏడుపాయల దుర్గాదేవిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

వనదుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా మెదక్ జిల్లా

ప్రజలకు బతుకమ్మ-దసరా- నవరాత్రి శుభాకాంక్షలు

కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్షరవిజేత,పాపన్నపేట :** ఏడుపాయల దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో మెదక్ జిల్లా సుభిక్షంగా ఉందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఏడుపాయల్లో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి దసరా మహోత్సవాల్లో భాగంగా రాజగోపురంలో ఉత్సవమూర్తి వనదుర్గా భవాని అమ్మవారిని,గోకుల్ షెడ్ ఉత్సవ మండపంలో శ్రీమహాలక్ష్మి అలంకారంలో దుర్గాదేవిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకొని కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ దంపతులు వనదుర్గా భవాని అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలను అందించి అమ్మవారి ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దర్శనానికి విచ్చేస్తున్నారన్నారు. భారీ వర్షాలు వరదలు తాకిడి వలన ఆలయ గర్భగుడి వరద తాకిడి లోనే ఉందని, ఉత్సవ విగ్రహాలకే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అవతారాలు భక్తులకు దర్శనమిస్తారని భక్తులు కోరికలు నెరవేరాలని ప్రార్థిస్తున్నారన్నారు.అధిక వర్షాలు వరదల వలన వరద ఉధృతి భాగ ప్రవహిస్తుందని భక్తులు ఎవరు అత్యుత్సాహం ప్రదర్శించి నీటి ప్రవాహానికి దగ్గరగా వెళ్లి అపాయాలకు గురి కావద్దని సూచించారు. పోలీస్, ఎండోమెంట్, రెవిన్యూ పంచాయతీరాజ్ అన్ని శాఖల సలహాలు సూచనలు పాటిస్తూ భక్తులందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లాలో ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు గౌడ్, పి ప్రశాంత్ రెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, శ్రీకాంత్ రెడ్డి, బాపారావు, అంజిరెడ్డి, నరేందర్ గౌడ్ తదితర ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు స్ఫూర్తి దాయకం







కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఖ్ విలేజ్ దోభీఘాట్ లో రజకసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బానిస బతుకులకు,వెట్టిచాకిరికి, భూస్వాములు,జమిందారుల దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాడిన తీరును కొనియాడారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ కలిగిన మహిళ అని, భూస్వాములు జమీందారుల ఇళ్లల్లో బలహీన వర్గాల మహిళలు వెట్టి చాకిరి చేసేవారని ఆ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ గారు పోరాడారని చెప్పారు. రైతులు తాము పండించిన పంటను జమీందారులు, భూస్వాములు, దళారులు చెప్పిన రేటుకే అమ్ముకోవాల్సి వచ్చేదని, దానితో రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యేవారని, ఆ దోపిడీకి వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చేశారని, ఆమె పోరాటపటిమ నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చాకలి ఐలమ్మ గారి ప్రాధాన్యతను గుర్తుంచుకుని, భావి తరాలకు వారి ఖ్యాతిని తెలియజేయడం కోసం కోఠి లోని మహిళా యూనివర్సిటీకి వారి పేరు పెట్టి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ గా నామకరణం చేశారని, ఇది చాకలి ఐలమ్మ గారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సిఇఓ మధుకర్ నాయక్,కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, రజకసంఘం నాయకులు సోమన్న,కృష్ణ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన యోధురాలు చాకలి ఐలమ్మ

ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి

చాకలి ఐలమ్మ జయంతి సందర్బంగా నీవాళులు

నీవాళులు అర్పించిన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి



**భారత రాష్ట్ర సమితి నాయకులు :** అక్షర విజేత షాద్నగర్. చాకలి ఐలమ్మ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనితని,ఆమె తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన కమ్యూనిస్ట్ యోధురాలని,ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి, తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడింది.ఆమె పోరాటం సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిందని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్బంగా సింగిల్ విండో డైరెక్టర్ నందిగామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతికి వేడుకలకు ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి నీవాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు శ్రీనివాస్ గౌడ్,చెట్ల పావని నర్సిములు,రేటికల్ మీనానంధీశ్వర్,మానస యాదగిరి,బీ ఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,సుజీవన్,నక్కల వెంకటేష్ గౌడ్,రఘు,పి రమేష్,సి రమేష్,దినేష్ సాగర్,శివ తదితరులు చాకలి ఐలమ్మ కు నీవాళులు అర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత,పాపన్నపేట :** పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు.మంజూరైన ఇండ్లు వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న పురోగతిని సంబంధిత హౌసింగ్ ఏఈ ని అడిగి తెలుసుకున్నారు.జాప్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు అయ్యే విధంగా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల చెల్లింపు లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు చేయడం జరిగింది, అందులో ఎన్ని నిర్మాణాలలో ఉన్నాయో, ఎన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయి , ఎన్ని బేస్మెంట్ లెవల్ ఉన్నాయ అని ఎంపీడీఓ ని అడిగి తెలుసుకున్నారు.బేస్మెంట్ లెవల్, లెంటల్ లెవల్ వరకు పూర్తి అయిన వారికి లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అయ్యాయా అని తెలుసుకున్నారు.ఇంకా ఫోటో కాప్చర్ చేయనవి ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే చేయాలని హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి , అవి ఏ ఏ దశల్లో వున్నాయి అని పరిశీలించారు. ఈ కార్యక్రంమలో సంబంధిత అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు రాష్ట్ర అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్



**అక్షర విజేత మునగాల:-** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాల బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతు.... అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు,ప్రజలందరూ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి పురాతనమైన ఇళ్లల్లో ఉండే ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రాంతాలకు చేరుకోవాలని అదేవిధంగా ప్రజలు నదులు కాలువలు వాగులు లోతట్టు ప్రాంతాలకు వెళ్ళకూడదని సూచించారు. రైతన్నలు జర పైలం పొలాల దగ్గరికి పోతున్న రైతన్నలకు రైతు కూలీలకు ముఖ్యంగా విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదని సూచించారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి

మరిపెడ శివాలయంలో దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదానం



**అక్షర విజేత మరిపెడ :** అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి అన్నారు.దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిపెడ శివాలయంలో కమిటీ ఆధ్వర్యంలో గంధసిరి లింగమూర్తి, ఉపేంద్ర లు దాతలుగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి మాట్లాడుతూ సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.ప్రశాంత వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు.అనంతరం ఆలయ అర్చకులు పాకాల సంతోష్ శర్మ మాట్లాడుతూ శుక్రవారం మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు విశేష పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,భక్తులు భారీ వచ్చి,అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శరత్ చంద్ర,గంట్ల మహిపాల్ రెడ్డి,ఉప్పల సతీష్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,రేఖ రమేష్, గుండగాని నరేష్, సుందర్, రమేష్, హరీష్, స్టాలిన్, మహేష్, చంద్రయ్య, చరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా 'సైగ భాష' వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత ఖమ్మం:-** అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా సైగ భాష నేర్చుకొనుటకు వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు శ్రీనివాసరెడ్డి అదనపు కలెక్టర్ రెవిన్యూ మరియు రామ్ గోపాల్ రెడ్డి జిల్లా సంక్షేమ అధికారి ఖమ్మం ఆవిష్కరించుయున్నారు.ఇట్టి కార్యక్రమము నందు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారము గ్రీవెన్స్ నందు బదిరి భాష తెలిసిన ఒక ట్రైనర్ను ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయము గోడమీద బదిరులకు సంబంధించిన సైగ భాష పోస్టర్ పెయింటింగ్ వేయిస్తామని తెలియజేసినారు అంతర్జాతీయ బదురుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసినారు ఇట్టి కార్యక్రమం నందు ఖమ్మం జిల్లా నుండి బధిరుల ఉద్యోగులు మరియు నిరుద్యోగ బధిరులు వందమందికి పైగా హాజరైనారు.

## పాపన్నపేటలో గణపతి హెచ్ పి పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎంపీ సురేష్ షేట్కర్- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలో గణపతి హెచ్ పి పెట్రోల్ బంకును గురువారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లు ప్రారంభించారు. అనంతరం వాహనాలలో డీజిల్, పెట్రోల్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ షెట్కార్, మైనంపల్లి హన్మంతరావు లు మాట్లాడుతూ మండల కేంద్రమైన సమస్థాన్ పాపన్నపేట వ్యాపార వాణిజ్య రంగాలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా పాపన్నపేటను వ్యాపారంగంలో అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ యజమాన్యం నాయికోటి మహేందర్, రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందు నాయక్, కాంగ్రెస్ నాయకులు శెట్టి శ్రీకాంత్, నిట్టూరి నిట్టలాక్షప్ప, పి బాపురెడ్డి,ఆకుల శ్రీనివాస్, గౌస్, రమేష్ గౌడ్, నాగరాజ్, బాబర్,చోటు,షాహిద్ పాషా, ఈశ్వరప్ప, బిజెపి నాయకులు బీకొండ రాములు వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, తదితరులు హాజరయ్యారు.

## గిరిజనులపైనే ఎందుకు వేధింపు? : బాలాజీ నాయక్ ఆగ్రహం





**అక్షర విజేత, దుండిగల్ :-** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ బాచుపల్లిలోని చెరువుపై నిర్దయనకరమైన కబ్జా కేసుల నేపథ్యంలో గిరిజన కుటుంబాలపై అధికారులు తరచుగా జరుగుతున్న వేధింపులను తీవ్రంగా ఖండిస్తూ మూడ్ కార్పొరేటర్ బాలాజీ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గిరిజనులపై అనవసర కేసులు, బెదిరింపులు ఎందుకు జరుగుతున్నాయో అధికారులను నిలదీశారు. "గిరిజన బిడ్డలే ఎందుకు టార్గెట్?" అంటూ ప్రశ్నించారు.ప్రస్తుతం సుమారు 300కి పైగా గిరిజన కుటుంబాలు ఇళ్లలో బీదరికంలో, దారిద్ర్యంలో కష్టాలు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తుచేస్తూ, వెంటనే వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.నిర్దోషులపై కేసులు మోపి వేధించడం ఆపాలని, లేకుంటే ఉద్యమం చేపడతామని బాలాజీ నాయక్ హెచ్చరించారు. బాచుపల్లిలో గిరిజన కుటుంబాలపై వేధింపులు కొనసాగుతున్నాయని ఆరోపణ.అధికారులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారని బాలాజీ నాయక్ ఆగ్రహం.వెంటనే వసతి కల్పించకపోతే తీవ్ర ఉద్యమం చేస్తామని హెచ్చరించారు

## బోయిన్‌పల్లి బాపూజీనగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో నవరాత్రుల ప్రత్యేక పూజలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బోయిన్ పల్లి బాపూజీ నగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని ప్రార్థించి అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125వ గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పర్యటించారు. ఇటీవల హైడ్రా అధికారులు నిర్వహించిన కూల్చివేతల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులను ఆయన ప్రత్యక్షంగా పరామర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వివేకానంద్ "సర్వే నెంబర్ 307లో ఏళ్ల తరబడి కష్టపడి జీవిస్తున్న పేదవారి ఇళ్లను, అది కూడా పండుగ సీజన్‌లో కూల్చివేయడం చాలా దారుణం. ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న వారికి అండగా నిలిచి, న్యాయం చేయడం మా బాధ్యత" అని స్పష్టం చేశారు త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలసి, కూల్చివేతలపై పూర్తి వివరాలు సేకరించి, నిజమైన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన ఉప్పరి గంగవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కూక్ మండల బి ఆర్ఎస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్ శుక్రవారం రోజు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు మ్యకల డేవిడ్, ఉప్పరి యాదగిరి,ఉప్పరి కరుణాకర్,ఉప్పరి ఉపేంద్ర,నారని ఎల్లం,కృష్ణ,తదితరులు ఉన్నారు.

# శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన కాకరాపల్లి శ్రీ దుర్గా మాత...





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, కాకరాపల్లి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుగుచున్నవి. 5వ రోజు శుక్రవారం ఆలయ అర్చకుడు జయంతి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త పెనుముచ్చు నర్సింగరావు, సూర్యావతి దంపతులచే గణపతి పూజ, అభిషేకములు, అలంకరణ, హారతి, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు శుక్రవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కుంకుమ పూజలు, అభిషేకములు చేయించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ దేవీ నవరాత్రులు దేదీప్యమానంగా కొనసాగుతున్నాయని, 5వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనం ఇవ్వగా తన్మయత్వంతో అమ్మవారిని పూజించుకున్నారని, ఈరోజు పూజించుకున్న వారికి ధన ధాన్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలియజేస్తూ ఈరోజు సాయంత్రం శ్రీ మహాలక్ష్మి దేవికి హోమాలు జరుగుతాయని ఈ కార్యక్రమాలన్నీ జరగడానికి భక్తులు పెద్దలు గ్రామ ప్రజలు సహకారంతో జరుగుతున్నవని సహకరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, రేపు జరగబోయే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి కళ్యాణం జరుగుతుందని, ఈ కళ్యాణం లో పాల్గొనే భక్తులు పేర్లు నమోదు చేయించుకుని పూజలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు వాసం ఏడుకొండలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కందకుర్తి గోదావరి బ్రిడ్జిని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదలు వస్తున్న సందర్భంగా కందకుర్తి గోదావరి బ్రిడ్జిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, పర్యవేక్షించారు. బోధన్ డివిజన్ పరిధిలోని రెంజల్ మండలం లోని కందకుర్తి గ్రామ సమీపంలో గల కందకుర్తి గోదావరి బ్రిడ్జి ని సీపీ పర్యవేక్షించారు. రానున్న రెండు లేదా మూడు రోజులు అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఎలాంటి అవసరానికైనా సంబంధిత పోలీసు వారిని సంప్రదించాలని సీపీ సూచించారు. కందకుర్తి లో గల ఎగువన నిజాంసాగర్ ప్రాజెక్టు కెనాల్, విష్ణుపురి నాందేడ్ జిల్లా నుండి భారీగా వస్తున్న వరద ప్రవాహం వలన కందకుర్తి గోదావరి బ్రిడ్జి పై నుండి నీటి ప్రవాహం భారీగా ప్రవహిస్తున్న సందర్భంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రానున్న రెండు, మూడు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎవరు కూడా నీటి ప్రవాహం వద్దకు రాకూడదని కోరారు. అత్యవసర సమయంలో సంబంధిత రెంజల్ పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలని సిపి తెలియజేశారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. సంతోష్ రెడ్డి, రెంజల్ ఎస్ ఐ కె. చంద్ర మోహన్, రెంజల్ ఎమ్మార్వోఓ శ్రవణ్ కుమార్ తదితరులు గలరు.

## మహాలక్ష్మి గా అమ్మవారి దర్శనం ..

### ఘనంగా సామూహిక కుంకుమార్చన



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి అవతారంగా భక్తులకు దర్శనమిచారు. ఈ సందర్భంగా విగ్రం రమగౌడ్ పీపుల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రం శ్రీనివాస్ గౌడ్ ఏర్పాటుచేసిన అమ్మవారి మంటపంలో మహిళలు సామూహిక కుంకుమార్చన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమలాపూర్ లోని బీజేపీ, బిఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరికలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్ పల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొల్లసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కలను నిజం చేస్తున్న ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు బి ఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. గ్రామానికి చెందిన కొట్టాల బురన్న, కొట్టాల రమేష్, నల్ల బుచ్చన్న, గణేష్, వడ్ల గంగాధర్, ఇస్మాయిల్, వడ్డెన్న, సాయిలు, ఇబ్రహీం, అఫ్జల్, ఆరిఫ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంచెటి గంగాధర్, డిచ్ పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు గొల్ల గోపాల్, మాజీ ఉపసర్పంచ్ ఆశారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్, డిసిసి డైరెక్టర్ ఎన్. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి





**ఘనంగా జయంతి ఉత్సవాలు :** అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వినాయక్ నగర్ లో గల విగ్రహానికి ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ జయంతి వేడుక జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని గుర్తు చేశారు. హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసి స్ఫూర్తిని నింపారని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ అభివృద్ధి అధికారి గంగాధర్, రజక కులాల అధ్యక్ష, కార్యదర్శులు, ,ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టీ తిమ్మాపురం గ్రామం వైసిపి నేతలు పలురు టిడిపిలో యనమల సమక్షంలో చీరిక..



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం టి.తిమ్మాపురం టీడీపీకి వన్ సైడ్ అవుతుంది. అభివృద్ధి ప్రదాయిని ఎమ్మెల్యే యనమల దివ్య అభివృద్ధికి ఆకర్షితులై వైకాపా నేతలు టీడీపీలోకి చేరుతున్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు చింతనీడి అబ్బాయి అధ్యక్షతన తిమ్మాపురం గ్రామ కూటమి నేతలు కాపారపు అబ్బులు, అత్తి అచ్యుతరావు, పోల్నాటి కృష్ణ, పురుషోత్తం రామచంద్రమూర్తి, బండి త్రిమూర్తులు,రెడ్డి మాణిక్యం,రావి సుబ్బారావు, అత్తి వెంకట రమణ ఆధ్వర్యంలో వంద మందికి పైగా వైసీపీ నేతలు పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సమక్షంలో కూటమిలో చేరారువీరందరికీ పార్టీ కండువాలు కప్పిన యనమల రామకృష్ణుడు,యనమల రాజేష్ కూటమిలోకి ఆహ్వానించారు. ఏడిది ఏసు బాబు,ఏడిది కన్నారావు,రాయి పంపయ్య, రాయి సోమయ్య,గంపల సింహాచలం,గంపల చిన్న, రాయి జోగి రాజు, రాయి దుర్గ వీరబాబు,అప్పన అశోక్, అత్తి కొండలరావు, రాయి సూరిబాబు,జువ్వల బాలకృష్ణ ,బోడపాటి రాజ్ కుమార్,విపర్తి నాగి,అడ్డాల రారాజు అడ్డాల ముసలయ్య, షేక్ బాబులు,గెడ్డం మోషే,ఎగ్గాడ అబ్బులు,గంపల అశోక్,గంపల సూర్జం,ఏడిది చిన్నమ్మలు,రాయి సీత,బోడపాటి పద్మ, తదితరులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు.

## జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం

### ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం.

### స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి రంగారావు పటేల్




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఫండ్స్ నిధులు సాధించకోవాలంటే మనం ఐక్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో మన జనాభా లెక్కల కోసం ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల సభ్యత్వం నమోదు చేయాలి కాబట్టి రాష్ట్ర కమిటీ సభ్యులు గా కొంత మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగింది స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా. శెట్టి రంగారావు పటేల్ ని ఎంపిక చేయడం జరిగింది. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి దేవేందర్ పటేల్ స్టేట్ సెక్రటరీ గోవిందు శ్రీనువాసు రావు రాష్ట్ర సహాయ కార్యదర్శి సూరంశెట్టి కిషోర్ పటేల్ స్టేట్ ఆర్గనేజింగ్ సెక్రటరీ వేముల కృష్ణ ప్రసాద్ పటేల్ అందరికి నియామక పత్రాలు కొండ దేవయ్య పటేల్ అందజేశారు. వారు మాట్లాడూతు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనాభా లెక్కల సేకరణ కోసం పది వేల మందికి సభ్యత్వం కోసం బుక్స్ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం కొత్త సీత రాములు సభ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు పటేల్స్ నాయకులు పొదిల రవికుమార్ పటేల్ ,కనకం జనార్ధన్ పటేల్, సూరంశెట్టి నాగ భూషణం జీ శ్రీదేవి, కార్పరేటర్స్ రాపర్తి శరత్ పటేల్,చామకూరి వెంకట నారాయణ,మదూరి పూర్ణ పటేల్ ,మదూరి సైదారావు ,జే వి వి ల్ నరసింహరావు, నరాల నరేష్ చెరుకూరిపూర్ణ ,మాదంశెట్టి హనుమంత రావు విప్లవ కుమార్ పటేల్ సౌదం నరసింహ రావు దేవిశెట్టి వెంకటేశ్వర్లు తాళ్లూరి సోమయ్య సూరయ్య ఆర్ కె నాయుడు జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు

### 8 లక్షల రూపాయలతో అలంకరణ



**అక్షర విజేత మరిపెడ :** మరిపెడ మండలంలో గుండెపుడి గ్రామంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా.. కన్నులపండువగా కొనసాగుతున్నాయి. శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు ను 8 లక్షల రూపాయలతో భక్తులు అలంకరణ చేశారు. కనకదుర్గా దేవి నిత్య పూజలు అందుకుంటూ రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తూ.. కోరిన కోరికలు తీర్చే ఆది పరాశక్తిగా విరాజిల్లుతోంది. అమ్మవారి కటాక్షం కోసం నవరాత్రులపాటు భక్తులు ఉపవాసాలుంటూ.. నిష్టగా పూజలతో అమ్మవారి అనుగ్రహం కోసం పరితపిస్తున్నారు. దేవి నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం కనకదుర్గా దేవీ 'కాళరాత్రి' శాక్తేయానుసారముగా శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులను అనుగ్రహించనుంది. దుర్గామాత కాళరాత్రి స్వరూపాన్ని దాల్చి నల్లగా.. ఎగసిపడుతున్న కురులతో మెరుపు తీగను హారంగా ధరించి భయానకంగా ప్రజ్వరిల్లుతుంది. గాడిదను వాహనముగా చేసుకుని మూడు కళ్లలతో నాలుగు భుజములతో అమ్మవారు భక్తులకు ప్రసన్నమవుతుంది. శ్రీ మహాలక్ష్మీదేవి అవతారాలు అనేవి సంపద, శ్రేయస్సు, అదృష్టం, అందం, సంతానోత్పత్తి, సార్వభౌమత్వం వంటి లక్షణాలను సూచించే ఆమె అనేక రూపాలను తెలియజేస్తాయి. లక్ష్మీదేవి స్వయంగా ఒక అవతారమే, కానీ ఆమె అనేక రూపాల్లో కనిపిస్తుంది. వీటిలో అష్టలక్ష్ములు (ఆదిలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి, ధనలక్ష్మి) మరియు షోడశ లక్ష్మిలు (యశోలక్ష్మి, ధనలక్ష్మి, విద్యాలక్ష్మి మొదలైనవి) ముఖ్యమైనవి. ఈ కార్యక్రమంలో గుండ గాని ఉప్పలయ్య, లక్ష్మి దంపతులు, గ్రామ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్

### స్టాళ్లను ఏర్పాటు చేసిన దృశ్యం తహసీల్దార్ భారతి




**అక్షర విజేత,ప్యాపిలి :** మండలంలోని మహిళా సమాఖ్య భవనం నందు ఐసిడిఎస్ సూపర్ వైజర్ దేవకృపమ్మ ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శంషాద్ బేగం మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, మరియు అనుబంధ పోషకాహారం పై అవగాహన కల్పించారు. బాలల ఆరోగ్యం, ఎదుగుదలలొ తల్లిపాల ప్రాముఖ్యత ఎంతో ఉంది, శిశువుకు మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి, తల్లిపాల వలన శిశువుకు పూర్తి పోషణ, లభించడంతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. తల్లి శిశువు మధ్య అనుబంధం బలపడుతుంది ఆరు నెలలు వయసు వచ్చిన తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం ఇవ్వడం అవసరం అన్నం, పప్పు, కూరగాయలు, పండ్ల రసాలు, గుడ్డు వంటి పదార్థాలు శుభ్రంగా పోషక విలువలతో తయారుచేసి చిన్న పరిమాణంలో మొదలుపెట్టి క్రమంగా పెంచాలి, అలాగే అంగన్వాడీకేంద్రంలోఇచ్చే బాలామృతమునుకూడా తినిపించాలి అన్నారు. కావున ప్రతి తల్లి తమ పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం, ఆ తరువాత సరైన సమయానికి అనుబంధ పోషకాహారం అందించడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా, బలంగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు. తహసీల్దార్ భారతి, వైద్యాధికారి రాహుల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి మహిళ ఖచ్చితంగా వైద్య పరీక్షలు చేయించుకొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు, కిషోర బాలికలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడి సిబ్బంది పౌష్టికాహారానికి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు ఏ పి ఏం క్రిష్ణమూర్తి, సి సి రాములమ్మ, సూపర్ వైజర్లు శకుంతల, శోభారాణి, పరమేశ్వరి అంగన్వాడి కార్యకర్తలు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర నారి చిట్యాల ఐలమ్మ జయంతి




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో వీర నారి చిట్యాల (చాకలి) ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్న తోకట్ట దోబీ ఘాట్‌లోని రజక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు అనిత ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, ప్యారాసాని శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని టీమ్ శ్యామన్న యువసేన, వార్డు నం. 7 ఆధ్వర్యంలో నిర్వహించారు.

## గొడవర్తి రామారావు మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రముఖ వ్యాపారవేత్త, ఖమ్మం మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి ధర్మపత్ని గౌరమ్మ కాలం చేసి ఆరు నెలలు గడవకముందే రామారావు కూడా మృతి చెందడం ఇటు ఖమ్మం వ్యాపార రంగం తో పాటు వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపార, సేవారంగాల్లో చేసిన కృషిని కొనియాడుతూ, అనేక దశాబ్దాలుగా వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసి అందరితో కలివిడిగా మెలిగారని గుర్తుచేశారు. రామారావు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తిగుల్ గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని తిగుల్ గ్రామంలో తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా తిగుల్ గ్రామంలో ఆమె చిత్ర పటానికి గ్రామ రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పెత్తందారి విధానాలను వ్యతిరేకించి ఆత్మగౌరవ పోరాట రణ నినాదాన్ని వినిపించి తెలంగాణ పౌరుషాన్ని త్యాగాన్ని పోరాటాన్ని అందించిన వీరవనిత. కారంపొడి రోకలి బండను ఆయుధాలుగా మార్చిదొరలను గడీల నుంచి ఉరికించిన వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఈతరం యువత అందిపుచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కప్పర భానుప్రకాష్, పాక్స్ డైరెక్టర్ కామల్ల భూమయ్య గ్రామ యువజన సంఘం అధ్యక్షులు రాచమల్ల కుమార్ వివిధ పార్టీల నాయకులు అశోక్,ఐలయ్య కరుణాకర్ రెడ్డి,మల్లేశం, శ్రీనివాస్,నరేందర్ రెడ్డి,గిరిధర్ రావు సభ్యులు నాగరాజు,కిష్టయ్య,భిక్షపతి, సత్తయ్య, బాలయ్య,నర్సయ్య, తిరుపతి,నాగయ్య,కనకయ్య, సభ్యులు కనకయ్య,కరుణాకర్, స్వామి,గణేష్,శ్రీకాంత్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు









**పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీ.పీ :** అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. శాసన సభ్యులు డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, దన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, ఐ కే పీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీ.పీ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 3.30 గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**అక్షర విజేత ఖమ్మం:** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్, జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగౌండ స్వామి,గజ్జల్ల వెంకన్న, పడిగల కృష్ణవేణి, కృష్ణారావు, రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, బాసటి హనుమంతరావు, మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు, అమర గాని వెంకటేశ్వర్లు, కూరాకుల నాగభూషణం, పేల్లూరి విజయకుమార్, కత్తి నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు, దుంపటి నగేష్, మాచర్ల వేలాద్రి, బీరెల్లి సీతారాములు, దొనకొండ ముత్తయ్య, వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



17 ఏళ్ల తరువాత కలసిన స్నేహ బంధం.





**అక్షర విజేత / బుట్టాయిగూడెం :** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం లోని చత్రపతి శివాజీ త్రిశత జయంతి డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.2005 -2008 విద్యా సంవత్సరం నాటి పూర్వ విద్యార్థులు 17 ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆనందంగా గడిపారు. వాట్సాప్ వేదికగా గత నెల రోజుల నుండి మిత్రులందరికీ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. కార్యక్రమ ఏర్పాటుకు ఎంతగానో కృషిచేసిన శశిరేఖను మిత్రులందరు పొగడ్తలతో ముంచెత్తారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. ఇటీవల కాలంలో తనువు చాలించిన తమ మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారందరూ చేరుకుని కళాశాలలో చదువుకున్నప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒకరినొకరు పరిచయం చేసుకుని, ప్రస్తుతం తాము ఏం చేస్తున్నది వివరించారు. గతానికి ఇప్పటికీ కళాశాల ఎంతో అభివృద్ధి చెందిందని, తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. చక్కటి విందును ఏర్పాటు చేసుకుని మిత్రులందరు కలసి వడ్డించుకుని భోజనాలు చేశారు.కళాశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులకు మెమెంటో అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మణికంఠ , సుబ్బారావు , సుమన్ , వెంకటేష్ , దాసరి శేషు, శ్రీను , బొబ్బర చిలరాజు, రమాదేవి, అనసూయ , పాయం బేబీ , ధర్మల మంగ, ప్రసన్న , ధర్మావతి మరియు అరుణ పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ ఘనంగా జయంతి వేడుకలు....



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఒక వీర వనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన నాయకురాలు, భూస్వాములు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి భూమి కోసం భుక్తి కోసం నినదించిన ఐలమ్మ. తమ ఇంటినే ఉద్యమ కార్యాలయంగా మార్చిన వీర వనిత చాకలి ఐలమ్మ. నేటి మహిళలు చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని బహుజనులు ఆదర్శంగా తీసుకుని రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, ఎండి రంజాన్ బేగ్, దామెర శ్యాంసన్, గడ్డం బిక్షమయ్య, అప్పం వీరయ్య, లావుడి భాషా నాయక్, ఎండి ఖాదర్ బాబా, పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, పెరికేటి శ్రీనివాస చారి, రెడ్డి యాదయ్య, సురకారం దశరథం గౌడ్, భీమగోని శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అలుగు వాగు గుంటల మయం.. ఆదమరిస్తే పైకే పయనం



**అక్షర విజేత ఎర్రుపాలెం :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో లో లెవెల్ వంతెనలు, రహదారులు గుంటలు ఏర్పడి అతి ప్రమాదకరంగా నెలకొన్నాయి. ఎర్రుపాలెం మండలంలోని మొలుగుమాడు,ఇనగాలి గ్రామాల మధ్యలో అలుగు వాగు గుంటల తేలి ప్రమాదకరంగా ఉండటంతో వాహనదారులు,ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.చిన్నపాటి వర్షాన్ని కూడా మనిషి లోతు నీళ్ల ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని,ఇంకా వర్షాలు తగ్గకపోవడంతో వరద ఉధృత్తానికి వాగు కోతకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇది దశాబ్దం కాలం నుండి సమస్య కొనసాగుతుందని దీన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో మరింత గోతులు ఏర్పడి ప్రమాదం పొంచి ఉన్నందున ఆదమరిసి అడిగేస్తే పైకే పయనం కట్టవచ్చు. ఈప్రధాన రహదారి నుంచి గంపలగూడెం మీదగా రాకపోకలు రద్దీగా కొనసాగటం మూలాన వాహనచోదకుల రాకపోవలకు అంతరాయం ఏర్పడుతుంది.వ్యవసాయేతర దారులు పంట పొలాలకు వెళ్లాలన్న,పలు పనుల నిమిత్తం ప్రజలు అటుగా ప్రయాణించాలంటే వాగు ఆటంకిగా మారిందని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రమాదాలు సంభవించక ముందే సంబంధిత అధికారులు,స్థానిక రాజకీయ నాయకులు స్పందించి వాగుకు శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని మొలుగుమాడు పరిసర ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే బుచ్చి పాపయ్య



**అక్షర విజేత మునగాల:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మునగాల మండలం తాడువాయి గ్రామం ఒకటో వార్డు ఇల్లు నిర్మాణం కి భూమి పూజ చేశారు. అనంతరం మంజూరైన లబ్ధిదారుల తో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొలిశెట్టి రాంబాయిమ్మ. మాలోత్ మహేష్ నాయక్. జిల్లేపల్లి శ్రీను జిల్లే పల్లి అక్కమ్మ వట్టెలపు సైదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య , జిల్లా అధికార ప్రతినిధి మాతంగి ఇందిరమ్మ ,ఇండ్లు ప్రతి పేదవాడికి వరం అని మండల కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు బుచ్చి పాపయ్య అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక నాయకులు గట్టు ఉపేందర్ భూక్య బిక్షం మాలోత్ బాలు, వీరన్న మాలోత్ గన్యా, వాంకుడోత్ సైదా నాయక్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## బిస్కెట్లతో దుర్గాదేవి చిత్రం వేసిన రామకోటి రాంరాజు

అద్భుత కళ అని భక్తుల అభినందన వెల్లువ

మరెన్నో వినూతన దేవతల చిత్రాలకు శ్రీకారం



**అక్షర విజేత గజ్వేల్ :** దుర్గాదేవి శరన్నవరాత్రుళ్ళో భాగంగా శుక్రవారం రోజు ఓ భక్తుడు వినూతన కళకు శ్రీకారం చుట్టి బిస్కెట్లను మాత్రమే ఉపయోగించి 8అడుగుల పొడవుతో అత్య అద్భుతంగా దుర్గామాత చిత్రం చిత్రించి భక్తులకు కనువిందు చేశారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న, అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ అందరికి కలగాలని కోరారు. గత 30 సంవత్సరాలనుండి ఆ భగవంతుని ఆశీస్సులతో ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించి ఆవిష్కరించానన్నారు. 2రోజులు శ్రమించి భక్తితో తయారు చేశానన్నారు. నవరాత్రులు భక్తులు భక్తి శ్రద్దలతో దుర్గాదేవిని కోలుచుకొని కోర్కెలు నెరవేర్చుకుంటారన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ పాత్రికేయులు పెంటయ్యను పరామర్శించిన దండెం రాంరెడ్డి

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం సీనియర్ పాత్రికేయులు కాలే పెంటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇబ్రహీంపట్నం లోని లిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని విషయం తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్ళి పెంటయ్యను ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ దండెం రాంరెడ్డి పరామర్శించిచారు. పెంటయ్య ఆరోగ్య పరిస్థితిని గూర్చి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అదేవిధంగా పెంటయ్య వైద్య ఖర్చులకు 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. దండెం రాంరెడ్డి అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ముందుముందు ఎటువంటి అవసరం ఉన్న అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** బతుకమ్మ పండగను పురస్కరించుకుని మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మౌనిక మహిళా సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, పూలతో అలంకరించిన బతుకమ్మలను సమర్పిస్తూ,పాటలు పాడుతూ ఆనందంగా పండుగను జరుపుకున్నారు. డాక్టర్ మౌనిక మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు,ఆరోగ్యానికి,ప్రకృతి ప్రేమకు ప్రతీక.ఉద్యోగుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

## ఖమ్మం తెలంగాణ భవన్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

తెలంగాణ భవన్,

బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం,

ఖమ్మం.





**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో అక్షరాలా చిరస్మరణీయంగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించబడినది.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించినారు. అనంతరం ఆమె జీవిత విశేషాలను వివరిస్తూ, సామాజిక న్యాయ సాధనలో ఆమె పాత్రను గుర్తు చేస్తూ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు, ఐలమ్మ సేవలను స్మరించుకుంటు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "చాకలి ఐలమ్మ వెట్టి చాకిరి వ్యతిరేకంగా, భూమి హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా యోధురాలు. ఆమె ధైర్యం, త్యాగం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆమె నిబద్ధత ఈ తరం నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆమెను స్మరించుకోవడం అంటే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గౌరవించడం." అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణారావు, వుబ్బలపల్లి నిరోషా, ఉద్యమకారులు పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, ఆసిఫ్ అహ్మద్, నాగుల్ మీరా, నాయకులు వెంకట్, ఉస్మాన్, యలమద్ది రవి, షేక్ షకీన, ఇంటి మాధవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నోట్లతో ప్రత్యేక అలంకరణలో శ్రీ లక్ష్మి దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

## పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సామూహిక కుంకుమార్చన

## అమ్మవారి పూజలో పాల్గొన్న వల్లకాటి వర్షిని నాగశేఖర్ దంపతులు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఐదవ రోజు శు క్రవారం వల్లకాటి వర్షిని నాగశేఖర్ దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.వేద పండితులు దేశాయి కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రత్యేక నోట్ల అలంకరణలో శ్రీ లక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శరావళి మాత ఉత్సవ సేవా సమితి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా 2.5గ్రాముల బంగారం ముక్కుపుడక టోకెన్ పెట్టడం జరిగిందని,శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యుల వద్ద 301రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లెంకి ఇంజనీరింగ్ కాలేజీలో జాబ్ మేళా

## 3,000 పైగా ఉద్యోగావకాశాలు






**పటేల్‌గూడ అక్షర విజేత పటాన్చెరువు :** ఎల్లెంకి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో డిప్లొమా విద్యార్థుల ఉపాధి అవకాశాల కోసం శుక్రవారం జాబ్ మేలను ప్రారంభించారు. ఈ సందర్భంగా SBTET ఆధ్వర్యంలో డిప్లొమా విభాగాల సిలబస్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నవీకరించేందుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు కాలేజీ అకడమిక్ డైరెక్టర్ తెలిపారు. టెక్నాలజీ రంగంలో మార్పులకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం MSME, ఐడియా ల్యాబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లతో జాబ్ మేళా, బోర్డ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ (SK చెన్నై), NATS వంటి జాతీయ స్థాయి సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. ఈ జాబ్ మేళాలో 30 కంటే ఎక్కువ కంపెనీల %ఐ=% ప్రతినిధులు పాల్గొనగా, సుమారు 3,000 ఉద్యోగావకాశాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎల్లెంకి కాలేజీ సెక్రటరీ, డైరెక్టర్లు, పరిశ్రమల ప్రతినిధులు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారతీయ మజ్దూర్ సంఘ్ నిజామాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాలాల్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) నిజామాబాద్ జిల్లా సమావేశం గురువారం రాష్ట్ర అధ్యక్షులు కాలాల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. నిజామాబాద్ జిల్లా బిఎంఎస్ అధ్యక్షుడిగా బి. సాయరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.నవీన్, పి.శివసాగర్, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాస్ చారీ, జాయింట్ సెక్రెటరీగా టి.లింబాద్రి, డి.నర్సయ్య, కె.వేణుగోపాల్, కె.గోవిందాచారి, కోశాధికారిగా బి అంకుష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా టి.మహేందర్, ఆఫీస్ సెక్రెటరీగా సురేష్ యాదవ్ ను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర స్వామికుమార్, బీడీ కార్మిక సంఘ్ జాతీయ అధ్యక్షులు సుదీర్ పాల్గొన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్ నిజామాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# కొండపోచమ్మ సాగర్ సందర్శనను పూర్తిగా నిషేదం

## మీ పిల్లలు జాగ్రత్త, పిల్లల పై ఓ కన్నేసి ఉంచండి, పిల్లల బాద్యత తల్లిదండ్రులదే



**అక్షర విజేత గజ్వేల్ :** కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్, ప్రాజెక్టుపై వెళ్లకుండా స్టాపర్స్ మరియు ఫ్లెక్సీలు, మరియు పోలీస్ బందోబస్తు తో పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందిఅని గజ్వేల్ ఏసిపి నరసింహులు అన్నారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నరసింహులు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ ఎక్కే ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రాజెక్టు లోపటికి దిగడానికి ఎవరికి కూడా అనుమతి లేదని తెలిపారు. ఒంటరిగా మరియు ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు.పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి.ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజులలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రాజెక్టులోకి దిగడం పూర్తిగా నిషేధించడం జరిగింది. ఎవరైనా ప్రాజెక్టులోకి దిగి చేపలు పట్టడానికి ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెక్టర్ జూనియర్ కాలేజ్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని హైదరాబాద్ రోడ్ లోగల వెక్టర్ జూనియర్ కాలేజ్ బ్యాంక్ కాలనీ సంస్కార భారతీ, వెక్టర్ కాలేజ్ యాజమాన్యం సంయుక్త నిర్వహణలో శు క్రవారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాటలు పాడిన విద్యార్థినిలకు సంస్కార భారతి పక్షాన జ్ఞాపికలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎస్. మాధురి, కార్యదర్శి , వరలక్ష్మి, కన్వీనర్ శంకర్, ప్రాంత కార్యదర్శి చామకూర శ్రీనివాస్ రెడ్డి, మధు చారి, శివకుమార్, శ్రీకాంత్, రమణ చారి, వెక్టర్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ సంతోష్, చైర్మన్ మధు సూధన్ జోషి , కార్తీక్, గజానంద్, కళాశాల ఉపన్యాసకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# అడవి పశువులను తరలించి రైతుల పంటలను కాపాడాలి

## డిఆర్ఓ కు వినతి పత్రం అందజేసిన బండలేమూర్ రైతులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బండలేమురు గ్రామంలో అడవి పశువులు ఎక్కువై రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నాయని వాటిని ప్రభుత్వ ఇక్కడ నుండి తరలించాలని కోరుతూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా డిఆర్ఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ గ్రామం పరిసర ప్రాంతంలో పశువుల బెడద ఎక్కువైందని దీని కారణంగా పది సంవత్సరాలుగా రైతులు పంటలను పండించుకునే పరిస్థితి లేకుండా అయిందని అన్నారు. గ్రామంలోని అనేక మంది రైతులు తమ పంట పొలాలలో పశువుల బెడదతో పంటలు వేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా పంటలు వేసుకోలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, రాత్రిపూట పశువుల బెడద నుండి పంటలను కాపాడుకోవడానికి రాత్రనకా పగలనకా కాపు కాసిన రక్షణ లేకుండా పోతుంది. 10 సంవత్సరాలుగా 100 పశువుల దాకా ఉన్నాయని వాటి వలన పంటలు వేసుకోలేకపోతున్నాము. తమ పొలాల్లో పంటలు వేయకుండా బీడులుగా మారి ప్రభుత్వము నుంచి వచ్చే రైతు భరోసా పథకం కూడా వర్తించడం లేదని అన్నారు. రైతు భరోసా అందకపోయినా కనీసం పంట పండించుకొని కూటగడుపుకుందామన్న పరిస్థితి లేకుండా పోయింది. అట్టి పశువులను ఇక్కడి నుండి తరలించాలని పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కావున ఇప్పటికైనా అక్కడి పశువులను ఇక్కడినుండి తరలించి గోషాలకా ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నాము. ఒకవేళ ప్రభుత్వ అధికారులు తరలించని యెడల రైతులు తరలించుకోవడానికి అనుమతి అయినా ఇస్తే వాటిని మేమే తరలిస్తామని అన్నారు. వారం రోజులలో ఇక్కడి పశువులను తరలించకపోతే వాటిని మేమే తరలిస్తామని చెప్పారు. డిఆర్ఓ అందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని తరలించడానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇవ్వడం జరిగింది.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





**అక్షర విజేత, తాండూరు :** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలో గల ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ .. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ ప్రతీక కొనియాడారు. తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాజు, సి హెచ్ రవి, బాల్ రాజ్. నరేష్. శాంత కుమార్. కే రాజ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాగదేవత ఆలయ పరిసర అభివృద్ధి కి మరిన్ని నిధుల అవసరం...

## లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రైతుల పక్షాన శాయశక్తులా కృషి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి.






**అక్షరవిజేత మామడ :** మండలం లోని పొన్కల్ గ్రామ గోదావరి తీరం లో సదర్మాట్ బ్యారేజ్ వద్ద నిర్మించ తలపెట్టిన నాగదేవత ఆలయ నిర్మాణానికి నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్ రెడ్డి శుక్రవారం రోజున శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ అతి పెద్ద నీటి నిల్వ సామర్థ్యం ఉన్న సదర్మాట్ బ్యారేజ్ వెనుక భాగాన అనుకోని ఉన్న సుమారు 1500 ఎకరాలకు పైగా పంట పొలాలకు నీరందించే విధంగా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఉంటే రైతులకు మరింత మేలు జరుగుతుందని,ఇందుకుగాను రైతుల పక్షాన నిలబడి పోరాటానికి సైతం సిద్ధం అన్నారు. అలాగే నాగదేవత మందిరం నిర్మాణానికి మరిన్ని నిధుల అవసరం ఉందని ఈసందర్భం గా ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో నాయకులు, కోంద్ర రాజారెడ్డి,కాలగిరి గంగారెడ్డి,పసుపుల భూమేశ్వర్ వడ్ల నరేశ్, సిలివేరి రాజేశ్వర్, కుర్మ రమేష్,రాము, అట్ల ఉమేష్ రెడ్డి,ఇతర నాయకులు, గ్రామస్థులు ఉన్నారు

# సీతాఫల్మండిలో తాగునీటి సమస్యపై బీజేపీ నేత నరేష్ విజ్ఞప్తి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సీతాఫల్మండి ప్రాంతంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని బీజేపీ సీతాఫల్మండి అధ్యక్షుడు ఈ.వి నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన వాటర్ వర్క్స్ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఓయూ (ఉస్మానియా యూనివర్సిటీ)కి తాగునీటిని అందిస్తున్న పైపులైనుకు సీతాఫల్మండి ప్రాంతాన్ని అనుసంధానం చేస్తే సమస్య త్వరగా పరిష్కారమవుతుందని నరేష్ సూచించారు. అధికారులూ ఈ విషయాన్ని సానుకూలంగా స్వీకరించి, దసరా పండుగ తర్వాత చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కనకట్ల హరి, జనరల్ సెక్రటరీ సురేష్, అజయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన సిరికొండ మండల బిజెపి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఏఐబిఎస్ఎస్ మండల అధ్యక్షులు రూప్ సింగ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. శు క్రవారం నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో టిఆర్ఎస్ ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రయ్య, గ్రామ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, బిజెపి యూత్ గ్రామ అధ్యక్షులు మహేందర్, టిఆర్ఎస్ కార్యకర్త లక్ష్మణ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేద బీద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని వేరే పార్టీలో ఉన్న కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.

# భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




**అక్షర విజేత,రాయికల్ :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శుక్రవారం రజక యువజన సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయికల్ తహసిల్దార్ నాగార్జున, జగిత్యాల జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ జి.అర్జున్ హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఉన్నతమైన స్థానం సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, డైరెక్టర్ భీమరాజు,మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎం.ఏ.ముఖిద్, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ రాచమడుగు సాగర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, గ్రామ నాయకులు చిలుముల గంగారాం,సుతారీ తిరుపతి రెడ్డి,రత్నాకర్ రావు, రాజగోపాల్,అనుమల్ల రాజ్‌కుమార్,రజక సంఘ సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** రజాకార్లకు ఎదురు నిలబడి పోరాటం చేసి వీరనారిగా నిలిచిన చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ముడ్‌ఫోర్ట్ సిఖ్‌విలేజ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత టిఎన్ శ్రీనివాస్ పాల్గొని, ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం. అన్యాయానికి ఎదురు నిలబడి పోరాడిన ఆమె ఆశయాలను మనమూ అనుసరించాలి. యువతి యువకులు ఐలమ్మ వీరత్వాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పనస సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సంఘటన కార్యమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

## కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని గాలిపల్లి గ్రామంలో సామ అంతవ్వ నరసింహారెడ్డి ఫంక్షన్ హాలులో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవం లో ముఖ్య వక్త కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైందని అన్నారు.2025 విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అన్నారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాబోయే రోజులలో జనజాగరణ, హిందూ సమ్మేళనాలు, యువకుల సమ్మేళనాలు, ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరముల కాలంలో అనేక విజయాలను సాధించిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడింది అన్నారు. ఆర్ఎస్ఎస్ లో తయారైనటువంటి స్వయంసేవకులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని అన్నారు.క్రమశిక్షణ, త్యాగము సమర్పణ, పట్టుదల కలిగిన కార్యకర్తలను నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని అన్నారు.సమాజంలోని వ్యక్తులను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడమే సంఘం పని అన్నారు. పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల మత భేదం లేకుండా ఉండడం, పౌర విధులు నిర్వర్తించడం,గో ఆధారిత వ్యవసాయం చేయడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, కుటుంబ విలువలను కాపాడుకోవడం, పాటించడం విషయాలను తెలియజేయాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథి తాటికొండ అంజయ్య, ఖండ కార్య వాహ్ తాటి పెల్లి మహేష్, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్, సేవ ప్రముఖ్ బొల్లం ధనుంజయ, బాలనాగచారి, పల్లె లక్ష్మణ్, కాసం మహేష్, సింగిరెడ్డి రమణారెడ్డి, కుంభం సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు







సింగూర్ నుండి లక్ష క్యూసెక్కుల నీరు విడుదల

మంజీరా నది, హల్దీ పరివాహక ప్రాంత లోతట్టు

ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఏ

ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలి

ప్రజారక్షనే ధ్యేయంగా పని

చేయాలిజి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్షరవిజేత,పాపన్నపేట :** రానున్న నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శుక్రవారం పాపన్నపేట మండలం ఏడు పాయల వనదుర్గా ప్రాజెక్టు ఆనకట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సింగూర్ నుండి దిగువకు లక్ష క్యూసెక్కుల నీరు విడుదల దృష్ట్యా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ముఖ్యమంత్రి సూచన మేరకు ఆరెంజ్ అలర్ట్ లో ఉన్న 21 జిల్లాల కలెక్టర్లుకు రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆదేశించారని తెలిపారు.మన పక్క జిల్లాలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు పడుతున్న నేపద్యంలో దూర ప్రాంత పర్యటనలు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లా ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేసేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రిస్తున్నట్లు వివరించారు.క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)...



సిఐటియు ఆధ్వర్యంలో బీరంగూడ లో బతుకమ్మ సంబరాలు...

మహిళా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం...

హింస,దాడులను అరికట్టడం కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి.

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నాయిని లలిత...





**అక్షర విజేత పటాన్చెరు :** మనువాదాన్ని వ్యతిరేకిద్దాం ,మహిళా హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం ,రంగురంగుల పూలతో ఊరు వాడన బతుకమ్మ ఆడుకుందామని, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నాయిని లలిత అన్నారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం బీరంగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాలలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, మహిళలకు బతుకునిచ్చే అమ్మ బతుకమ్మ స్ఫూర్తితో ఆడపిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం,చదవనిద్దాం బతకనిద్దామంటూ బతుకమ్మ సంబరాలను ఘనంగా ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.మహిళలను వంటింటికి పరిమితం చేసే మనువాదాన్ని వ్యతిరేకించాలని,మహిళల హక్కుల కోసం భద్రత కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.మహిళలకు సమాన హక్కులు విద్య,వైద్యం, బాల్యవివాహల నిషేధం,ఆస్తి హక్కు చట్టం కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న హింస,దాడులను అరికట్టడం కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.ఈ బతుకమ్మ సంబరాల్లో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సునీత మండల నాయకులు సుజాత,మల్లేశ్వరి,పద్మావతి, సిఐటియు నాయకులు పాండురంగారెడ్డి,నరసింహారెడ్డి, జార్జ్,శ్రీనివాస్ రెడ్డి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# దుర్గమ్మ వారి ఉత్సవ కమిటీలకు వీరాళాలు అందించిన భూక్యా సురేష్ నాయక్











**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 29, 30, 31 డివిజన్ల లోని దూర్గా మాతా కమిటీల వారికీ ప్రతి విగ్రహానికి 10,000/- రూపాయల చొప్పున 40,000/- రూపాయలు విరాళాలు గా అందించి దుర్గమ్మ తల్లి ఆశిషులు ప్రతి ఒక్కరి పై ఉండాలని దుర్గ మాత ను పూజించించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి.చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్, ఎర్రా శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, విజయలక్ష్మి,%ూ%. రాము, సురేష్ రెడ్డి, గంధం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలలో చైతన్యం నింపడానికి బతుకమ్మ సంబరాలు







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం ఐద్వా, సీఐటీయూ, ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశలత మాట్లాడుతూ మహిళా సమానతా సాధన మన లక్ష్యం, చెయ్యి చెయ్యి కలుపుదాం చైతన్యాన్ని నింపుదాం, మహిళలను సమాజంలో గౌరవిద్దాం, ఆడపిల్లలను పుట్టనిద్దాం, మహిళలను రక్షించుకుందాం, దేశంలో మహిళలపై అనేక అత్యాచారాలు జరుగుతున్నాయి వాటిని ఖండిస్తూ మహిళలకు అనుగుణంగా చట్టాలను తేవాలని, స్త్రీ పురుష వివేధం లేకుండా సమానంగా చూడాలి, అన్ని రంగాలలో మహిళలు ముందుకు తీసుకురావాలని, మహిళలను చైతన్యం నింపడానికి బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి సుమలత, విజయమ్మ, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి.కవిత, వై.స్వప్న, మహిళ సంగం జిల్లా కమిటీ సభ్యులు ఎం.అరుణ, పి.ఉమా, సంధ్య, సంతోష, అనురాధ, విజయ,శ్రామిక మహిళాలు శిరీష, సరిత, పద్మ, కలమ్మా, రాధ, పరమేశ్వరి, లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు ఆహ్వానం..



ఎమ్మెల్యే జిఎంఆర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డిని ఆహ్వానించిన తుమ్మల రుశ్వంత్ రెడ్డి బృందం





**అక్షర విజేత పటాన్ చెరువు :** విజయదశమి పర్వదినం పురస్కరించుకుని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు వద్ద మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అక్టోబర్ రెండో తేదీ సాయంత్రం నిర్వహించనున్న రావణ దహనకాండ, దసరా సంబరాలలో పాల్గొనాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని అమీన్ పూర్ యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రుశ్వంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని భక్తులు అమ్మవారి దర్శనానికి భారీ సంఖ్యలో పాల్గొంటారని అమ్మవారు కృప కటాక్షాలు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి పి ఆర్ యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ముగ్గురికి 2రోజుల జైలు శిక్ష, 5 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 8 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం స్థానిక సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జాన్ ముందర హాజరుపరచగా 5 గురికి రూ.8500 చొప్పున జరిమానా విధించగా, నీలవేణి శామ్సన్, శిరవేణి నరేందర్, కుంకి బాబు అనే వ్యక్తులకు 2 రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ తెలిపారు.

# ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం

**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి మండపంలో శ్రేష్ఠమైన, పుణ్యదినంగా భావించబడే శుక్రవారంఅమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు.ఈ ప్రత్యేక సందర్భంగా హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దేవి మండపం వద్ద కుంకుమ పూజ ఘనంగా నిర్వహించబడింది. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిపారు. భక్తులు, మహిళలు, యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమం మరింత శోభాయమానంగా, విజయవంతంగా నిర్వహించినట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రాజేష్ శర్మ , కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సామూహిక కుంకుమార్చన



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటపూర్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఐదవ రోజు శుక్రవారం రోజు దుర్గ మాత సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి పూజలు ఘనంగా జరిగాయి.వేద పండితులు దేశాయి కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రత్యేక 20 లక్షల నోట్ల అలంకరణలో శ్రీ లక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దుర్గ మాత ఉత్సవ సభ్యులు,గ్రామ ప్రజలు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మా అందరినీ చల్లంగా... చూడవమ్మా!





**అక్షర విజేత మామడ :** దేశవ్యాప్తంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఊరూ, వాడా దుర్గామాత విగ్రహాలు కొలువుదీరాయి. భక్తులు నియమ నిష్ఠలతో దుర్గమ్మ అమ్మవారిని పూజిస్తున్నారు. చాలా మంది ఈ నవరాత్రుల వేళ ఉపవాసం కూడా ఆచరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల దుర్గాదేవి అమ్మవారి సంపూర్ణ అనుగ్రహం తమపై ఉంటుందని విశ్వాసం... మండలం లోని పొన్కల్ గ్రామం లో ఐదవ రోజు ధనలక్ష్మి అవతారం లో దర్శనమిచ్చిన అమ్మవారిని యాభై ఎనిమిది వేల రూపాయలతో అలంకరించారు. న్యూ సాంగ్వి గ్రామం లో అమ్మవారి మంటపంలో ముత్తైదు ఆడపడుచులు కుంకుమార్చన భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కొరిటికల్ గ్రామం లో మహిళా మణులు భక్తి శ్రద్ధలతో బోనమెత్తి అమ్మవారికి బోనాలు సమర్పించారు. నల్దుర్తి గ్రామం లో కూడా భక్తులు నియమ నిష్ఠలతో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవం గా నిర్వహిస్తున్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా దీపిక ఘన నివాళులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం ధోబి ఘాట్ వద్ద ఐలమ్మ విగ్రహానికి 150 వార్డు కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జిత్తు, ప్రశాంత్, సీనియర్ నాయకులు రామకృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ రజక సంఘం కార్యదర్శి సర్వేష్, మోండా కమిటీ సభ్యులు సుభాష్, సాయి, గణేష్, రాహుల్, నర్సింగ్, విశాల్, రజక సంఘం పెద్దలు ఆనంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్లు నాణ్యతతో వేగవంతంగా నిర్మించాలి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం గానుగబండ, కల్మలచెరువు గ్రామాల్లో పలు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన గానుగబండ-పరెడ్డిగూడెం రోడ్ (2 కి.మీ) - రూ.1.40 కోట్లు

గానుగబండ-హనుమంతులగూడెం రోడ్ (5 కి.మీ) - రూ.3.5 కోట్లు

కల్మలచెరువు-దిర్శించర్ల-చివ్వారిగూడెం రోడ్ (4.6 కి.మీ) - రూ.3.5 కోట్లు

కల్మలచెరువు-గానుగబండ రోడ్ (4 కి.మీ) - రూ.2.8 కోట్లు

కల్మలచెరువు-పాలకీడు సబ్ స్టేషన్ రోడ్ (6 కి.మీ) - రూ.4.2 కోట్లు

కల్మలచెరువు-బోత్తలపాలెం రోడ్ (5 కి.మీ) - రూ.3.5 కోట్లు

కల్మలచెరువు-సోమ్లా తండా రోడ్ (1.2 కి.మీ) - రూ.84 లక్షలు

పనుల నాణ్యతలోపిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరిక అనంతరం దుర్గామాత దర్శనంతో బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు పంచాయతీరాజ్ ఈ వెంకటయ్య తహసిల్దార్ బండ కవిత గ్రామ పెద్దలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మునగాలలో ఘనంగా

## చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు



**అక్షర విజేత మునగాల:-** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటాన్ని నిర్వహించి, వెట్టి ని తుంచి మట్టిని పంచి లక్షలాది ఎకరాల్లో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా, దొరల గడీల పాలనను నిరసిస్తూ, పటేల్ పట్వారి వ్యవస్థ అంతం కోసం భూ పోరాటాన్ని నడిపిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని మునగాల రజక సంఘం అధ్యక్షులు తంగేళ్ల నాగేశ్వరరావు అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు రజక సంఘం నాయకులుసిహెచ్ సీతారాం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, బాంచన్ కాళ్లు మొక్కుతా దొర అన్న చేతులకు బందుక్ ఇచ్చి, మహిళల చేతులకు బడిశెలు ఇచ్చి భూ పోరాటానికి నాంది పలికి, సాయుధ రైతాంగ పోరాటానికి జంగు సైరన్ ఊదిన పోరు బిడ్డ ఐలమ్మ అని ఆయన అన్నారు.కావున.తెలంగాణ పోరుగడ్డపై పుట్టిన ప్రతి వ్యక్తి కి ఐలమ్మ చరిత్ర పోరాట స్ఫూర్తి తెలిసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మునగాల రజక సంఘంనాయకులు ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, తంగేళ్ల యాదగిరి, తంగేళ్ల వెంకన్న, తంగేళ్ల శివ, మంగయ్య,సాంబశివరావు, నాగరాజు, సందీప్, ముస్కు సురేష్, నరేష్ గరిడేపల్లి బుచ్చిబాబు, కొమరాజు శివ, గుంటిపల్లి పవన్, చింతల బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దొరల పాలనకు చరమగీతం

## పాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనితా.తొలి భూ పోరాటానికి నాంది పలికినా ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె వీరత్వాన్ని ఆయన మననం చేసుకున్నారూ. ఈసందర్భంగా ఆయన వనపర్తి పట్టణం బస్టాండ్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ప్రథమరాలు అనీ ఆయన అన్నారు.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జి జె శ్రీనివాస్, లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్లు, వెంకటేష్, చీర్ల సత్యం, బ్రహ్మంచారి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, శ్రీహరి రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి కార్యాలయాన్ని సందర్శించిన యనమలకు

## ఘణస్వాగతం పలికిన కూటమి నేతలు....



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం మాజీ ఆర్థిక మంత్రి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తుని కూటమి కార్యాలయాన్ని సందర్శించారు.ఇక్కడికి వచ్చిన యనమలకు సీనియర్ నేత ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, నార్ల భువన సుందరి,మోతుకూరి వెంకటేష్, మల్ల గణేష్,సూరంపూడి చంద్రశేఖర్,కుక్కడపు బాలాజీ,కుండల రామకృష్ణ, దంతులూరి శ్రీనివాసరాజు పరవాడ తాత బాబు కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు.అనంతరంటీడీపీ శ్రేణులతో సమావేశమైన యనమల పేదిరికం నిర్మూలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అభివృద్ధి సంక్షేమ పధకాలకు సోము ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేష చేస్తుంటే పులివెందుల ఎమ్మెల్యే ప్రతిపక్ష హోదా కోసం వెంపర్లాడుతుననరని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని ప్రజా మద్దతు గల ఇదే సమయంలో వార్డుల్లో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని కోరారు.

## ప్రజాసేవకే అంకితమిచ్చిన కామ్రేడ్ పుట్ట వరలక్ష్మి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పుట్ట ఆంజనేయులు గారి సతీమణి పుట్ట వరలక్ష్మి అకాల మరణం పార్టీకి,తమ కుటుంబ సభ్యులకు తీరని లోటు.బి కామ్రేడ్ పుట్ట వరలక్ష్మి గారి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తన శరీరమంతా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేయాలనే గొప్ప నిర్ణయాన్ని సీపీఎం, వనపర్తి మెడికల్ కళాశాల వైద్య బృందం ప్రశంసించింది.శుక్రవారం వరలక్ష్మీ మృతదేహానికి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ రాష్ట్ర నాయకత్వం,పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శులు, ప్రజాసంఘాల నేతలు తదితరులు నివాళులు అర్పించారు.అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల అనాటమీ డిపట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ డా"డేవిడ్,ఆయన%

## భారీ వర్షాల నేపథ్యంలో బావి ఉపరితలానికి నీరు

చేతితో అందుకునేలా చేదుడు బాయ్



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్ :** జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యం లో అత్యధిక వర్ష పాతం నమోదు అవుతుండడంతో చెరువులు ,కుంటలు, ప్రాజెక్ట్ లు జల సిరి నీ సంతరించుకుని అంతటా నీళ్ళు నయనానందకరంగా కనిపిస్తున్నాయి.ప్రాణాధారమైన నీటికి ప్రస్తుతం కొదవ లేదు.ఎక్కడ చూసిన జల నిధులు పుష్కలంగా కనిపిస్తున్నాయి.. చేదుడు బావులు అంతరిస్తున్న ఈ రోజుల్లో పై ఛాయ చిత్రం లో కనిపిస్తున్న దృశ్యం పెద్ద శంకరం పేట మండలం లోని రామాజీపల్లి గ్రామం లోని విశ్రాంతి హిందీ పండితులు కి. శే. దత్తూరావు ఇంట్లో నేడు చేదుడు బావి లో నీళ్ళు ఇలా చేతికి అందేలా పైకి రావడం భూగర్భ జలాల గణనీయంగా పెరిగినవి అనడానికి ఒక నిదర్శనం.

## జిల్లాలో 102 మద్యం షాపులకు ఓపెన్ టెండర్ల దరఖాస్తుల స్వీకరణ







అక్టోబర్ 18 వరకు ధరఖాస్తులను స్వీకరణ

అక్టోబర్ 23న ఆధ్వర్యంలో లక్కీ డ్రా

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్యం పాలసీ ప్రకారం జిల్లాలో మొత్తం 102 మద్యం షాపుల (ఎ4) లైసెన్స్ ల జారీ కోసం ఓపెన్ టెండర్లను (దరఖాస్తులను) ఆహ్వానిస్తున్నట్టు నిజామాబాద్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం నిజామాబాద్ ఈఎస్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో 36, ఆర్మూర్ లో 25, బోధన్ లో 18, బీంగల్ లో 12, మోర్తాడ్ లో 11 మద్యం షాపులు ఉన్నాయన్నారు. అందులో 11 ఎస్సీలకు, గౌడ కులస్థులకు 11, 2 ఎస్టీలకు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు 3 లక్షలు (తిరిగి చెల్లించనక్కర్లేని) డిడిల ద్వార మద్యం దుకాణాల నిర్వహణను దక్కించుకునే ఓపెన్ టెండర్లలో ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. గౌడ, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన షాపులకు కేవలం ఆయా సామాజిక వర్గాల వారికే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని తెలిపారు. అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 23న జిల్లా కేంద్రానికి శివారులోని మాధవ నగర్ వద్ద గల భారతీ గార్డెన్ లో జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణ రెడ్డి ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వార మద్యం క్రిష్ణ రెడ్డి ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వార మద్యం దుకాణాలకు లైసెన్సు కేటాయింపు జరగుతుందని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అక్టోబర్ 18న సాయంత్రం 5 గంటల వరకు ఉన్న వారి ధరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. 2023-25 ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ మద్యం దుకాణాల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానించగా 102 దుకాణాల కోసం 3759 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆనాడు ఓపెన్ టెండర్ ఫారం ధర రూ.2 లక్షలు ఉండగా 76 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఈసారి రూ.150 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. మద్యం దుకాణాల కోసం టెండర్లలో పాల్గొనేవారికి ఎలాంటి సందేహాలు ఉన్నా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మద్యం దుకాణాల కేటాయింపు ఓపేన్ పద్ధతిలో జరుగుతుందని, దళారుల ప్రమేయం ఉండదని దానిని ప్రజలు గమనించాలని తెలిపారు. మద్యం దుకాణాలలో లైసెన్స్ ల కోసం ఓపెన్ టెండర్లలో తెలంగాణ వాసులకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎస్ హెచ్ ఓ స్వప్న, గుండప్ప, భాస్కర్ రావు, మల్లెష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహాలక్ష్మి అలంకారంలో



ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు





**అక్షరవిజేత, పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత అమ్మవారిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడుపాయల రాజగోపురంలోని ఉత్సవమూర్తి దుర్గాదేవి అమ్మవారికి మైనంపల్లి హన్మంతరావు కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. గోకుల్ షెడ్ లో దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉత్సవ మండపంలో శ్రీమహాలక్ష్మి దేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి హన్మంతరావు విశేషాలంకరణ పూజలు నిర్వహించారు.ప్రధాన అర్చకులు ఆర్ శంకర్ శర్మ తీర్థ ప్రసాదాలను హన్మంతరావు కు అందజేసి అమ్మవారి అనుగ్రహాన్ని అందించారు. ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు,సిబ్బంది మైనంపల్లి హన్మంతరావును ఘనంగా సత్కరించారు. మైనంపల్లి వెంట డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి,శేరి శ్రీకాంత్ రెడ్డి, బాపారావు, అంజిరెడ్డి, నరేందర్ గౌడ్ తదితర నాయకులు ఉన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు.శ్రీరంగపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వహీద్ తల్లి గారు మెహ్రూన్ బీ మృత్తి చెందిందన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మెహ్రూన్ బీ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వనపర్తి మండలం రాజపేట పెద్దతండకు చెందిన హన్యా నాయక్ మృతి చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వయసు పైబడిన పెద్దాయన అనారోగ్యంతో మృతి చెందారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు వివరించారు.మృతుడు హన్య నాయక్.మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పెద్దమందడి మండలం జగత్పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ దేవమ్మ గారు మృతి చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీదేవి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మృత మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.4. వనపర్తి పట్టణంలో.వనపర్తి పట్టణంలోని కేడిఆర్ కు చెందిన నందిమల్ల శ్రీనివాసులు మృతి చెందాడంతో శుక్రవారం శాసనసభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల విషయం నివాళులు అర్పించారు.5. వనపర్తి పట్టణం 6వ వార్డు లోలివనపర్తి పట్టణం 6వ వార్డుకు పుట్ట ఆంజనేయులు గారి సతీమణి పుట్ట వరలక్ష్మి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న శాసనసభ్యులు వారి నివాసం వద్దకు చేరుకొని వరలక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, శ్రీరంగపురం మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ..

తెలంగాణ ఉద్యమ పోరాటానికి నిలువెత్తు స్ఫూర్తి..

ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ..



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట కేంద్రంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా అసూరి శేషాచారి దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులచే ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.. విగ్రహావిష్కరణకు ముందు పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా ఉన్న రజక సంఘాల ఆధ్వర్యంలో పేట పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శమని అన్నారు.. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి భూమికోసం భుక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఉమెన్స్ యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా పేరు మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. రజకులు కులవృత్తుల్లోనే కాకుండా చదువులోని రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహాదాత కుటుంబ సభ్యులు అసూరి రామచంద్ర చారి, వేణుగోపాల చారి, మురళి పంతులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, రాయిని మధుసూదన్, నారాయణ గౌడ్, దాచే సంగమేశ్వర్, అలుగుల సత్యనారాయణ, సుభాష్ గౌడ్, రాజేందర్ గౌడ్, రాములు, రాజు రజక సంఘం బాధ్యులు ప్రభు, కిష్టయ్య, నారాయణ, దశరథ్, రాము సంఘం నాయకులు పార్టీ నేతలు ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు



జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి




**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** మండలంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా అక్టోబర్ 10 వ తారీకు లోపు ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలం మాధవరం కమ్యూనిటీ హాల్లో 2025-26 ఖరీఫ్ సీజన్ కు ధాన్యం కొనుగోలు సంబంధించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. సదస్సుకు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పథకాలను సద్వినియోగం చేసుకొని గరిష్ట ప్రయోజనం పొందేలా అవగాహన కల్పించడమే ధాన్యం కొనుగోలు అవగాహన సదస్సుల ముఖ్య ఉద్దేశం ఉన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. రైతులు దళారులు మధ్యతరగతిలో నష్టపోకుండా ఇటువంటి మోసాలకు తావులేకుండా రైతు సేవ కేంద్రం ద్వారా మాత్రమే ధాన్యాన్ని స్వీకరించాలన్నారు. కొన్ని రైతులు ధాన్యం తేమ శాతంలో ఎదురవుతున్న సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తేమశాస్త్రం బరువు నాణ్యత వంటి అంశంపై రైతు సేవా కేంద్రాల వద్ద నిర్ధారించిన శ్యామశాస్త్ర మాత్రమే పరిగణలోకి తీసుకోబడుతుందని చెప్పారు. దీనిపై ఎటువంటి సమస్యలు ఉన్న మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం సరఫరా చేసే బోనసంచిలో నాణ్యతను ముందుగా చూసుకుని తీసుకెళ్లాలని రైతులకు ఆయన సూచించారు. ఎఫ్ ఏ క్యూ నిబంధన ప్రకారం ధాన్యాన్ని సిద్ధపరిచి ప్రభుత్వం ద్వారా మద్దతు ధరకు అమ్ముకోవాలన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు సమాచారాన్ని తెలియజేసే కరపత్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, ఎమ్మార్వో సునీల్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి నారాయణ రావు, సర్పంచ్ సూర్య కుమారి, ఖుషి అమృత భారత్ చైర్మన్ నరేష్ రెవిన్యూ, వ్యవసాయ, పంచాయతీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మీదేవి-స్కందమాత అలంకారంలో వనదుర్గాదేవి







## అమ్మవారికి మహిళలు

## కుంకుమార్చన- విశేష పూజలు

**అక్షరవిజేత,పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో దేవీశరన్నవ రాత్రుల మహోత్సవాలు వైభవోపేతంగా అంగరంగవైభవంగా దుర్గానామస్మరణలతో భక్తితన్మయంతో మారుమ్రోగుతున్నాయి. దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవరోజైన శుక్రవారం ఉత్సవ మండపంలో శ్రీ మహాలక్ష్మీ-శ్రీస్కందమాత దేవీఅమ్మవారు అలంకారంలో పట్టువస్త్రంలో వనదుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం ఆలయ రాజగోపురంలో ఉత్సవమూర్తి దుర్గాభవాని అమ్మ వారికి,గోకుల్ షెడ్ లోని ఉత్సవ మండపంలో శ్రీ మహాలక్ష్మీ-స్కందమాత దేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితులు ఆర్ శంకర్ శర్మ, మురళీధర్ శర్మ, రాజేశ్వర్ శర్మల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవ మండపంలో వేద పండితులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన తదితరులు పూజలు చేశారు. శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో ఉన్న వన దుర్గాదేవి అమ్మవారిని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సతి సమేతంగా వారి కుటుంబంతో, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, పుల్లన్న గారి ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి,శేరి శ్రీకాంత్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తుల పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. ఏడుపాయల్లో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలతో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఏడుపాయల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది పకడ్బందీగా చర్యలు చేపట్టారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ స్థానిక జూనియర్ బాలుర కళాశాల ముందు ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్ర ఆంజనేయులు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళలోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత వీరనారి చాకలి ఐలమ్మ 1940 వ సంవత్సరంలో మల్లంపల్లి కొండలరావు 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంట పండించగా పట్వారి శేషగిరిరావు అడ్డుకున్నప్పటికీ ఎదిరించి తెలంగాణ రైతాంగ పోరాటంలో నడుం బిగించి పోరాటం చేసిన దీరవనీత చాకలి ఐలమ్మ అని కొనియాడారు దేశ్ముఖ్ దొర రామచంద్రారెడ్డి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట సంఘం ఆంధ్ర మహాసభ్యుల సంఘం భీమ్ రెడ్డి నరసింహారెడ్డి సహకారంతో సంఘం సభ్యురాలుగా చేరి దేశ్ముఖ్ రామచంద్ర రెడ్డి ని ఇల్లును కూల్చివేసి ధాన్యాన్ని పేద ప్రజలకు పంచిపెట్టి వారి స్థలంలోనే మక్కలను పండించి వందల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన వీర వనితని రజాకార్లతో పోరాటం చేసి బానిస సంఖ్యలకు విముక్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం చందంపేట మండల అధ్యక్షులు నాగిళ్ల వెంకటయ్య కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు వంగూరి శ్రీను తాటికొల్లు గ్రామం నాయకులు గడుసు సైదులు తదితరులు పాల్గొన్నారు

# పరిశోధన ఆవిష్కరణలు కీలకం శశి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నరేంద్ర కృష్ణ

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** ఆధునిక సమాజంలో ఎదుర్కొంటున్న పర్యావరణ అమ్మాయి సమస్యలకు సుస్థిర సాంకేతిక పరిజ్ఞానాలు పరిశోధన ఆవిష్కరణలు కీలకమని శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ పేర్కొన్నారు. కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన సోషియల్ అండ్ సస్టైనబుల్ ఇన్నోవేషన్స్ ఇన్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ (%ూూూూఽజు% 25) రెండవ అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైట్ మరియు హెల్ప్ యూనివర్సిటీ (మలేషియా) ల మధ్య అకాడమీ కలయిక, పరిశోధన సహకారం, అధ్యాపకులు, విద్యార్థులు మార్పిడి కార్యక్రమాలపై ఇరువురి మధ్య ఒప్పందం మిగిలింది. సదస్సులో జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు మలేషియా యూనివర్సిటీ కే బన్సాన్ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ మాముల్ రియాజ్, యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ హుస్సేన్ షరీఫ్, మలేషియా హెల్ప్ యూనివర్సిటీ నుంచి సెల్లప్పన్ పళనియప్పన్, మలేషియా యూసీ ఎస్టీ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఘ స్సన్ సలెహ్






హుస్సేన్ ఆల్ దబ్బాని, విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ వజీర్ ముహమ్మద్, అమరావతి బిట్టు నుంచి ప్రొఫెసర్ డాక్టర్ సచిన్ నందన్ మొ హంటి, త్రిచి నీట్ నుంచి డాక్టర్ వినయ్ రాజ్ పాల్గొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే సదస్సులో ప్రముఖ వక్తల ప్రసంగాలు సాంకేతిక శాస్త్రం అంటే సాంకేతిక తో పాటు పరిశోధన పత్రాలు కూడా సమర్పిస్తారు. ఈ సదస్సులో సమర్పించిన పత్రాలు స్ప్రింగర్ నేచర్ పబ్లికేషన్ భాగస్వామ్యంతో ప్రచురించబడతాయి. సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ కళాశాల యాజమాన్యం , నిరసన కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మల్యాల, కొడిమ్యాల, గొల్లపల్లి, పెగడపల్లి 4 మండలాల ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.సమావేశాన్ని కార్య నిర్వహణ అధికారి గౌతంరెడ్డి సందర్శించి తగు సూచనలు చేశారు.

# దేవరకొండలో నూతన ఇందిరమ్మ ఇండ్లకు హాజరైన ఎమ్మెల్యే...

**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ మండలం కొర్ర తండాలో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నూతన గృహాన్ని ప్రారంభించి, యజమానులు గీతా సురేష్కు శుభాకాంక్షలు తెలిపారు. దేవరకొండలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను చూసి ఆనందంతో కళ్లు చెమ్మగిల్లుతున్నాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొర్ర రాంసింగ్ పాల్గొన్నారు.



# రెండు మండలాల సన్ డైరెక్ట్ సేవలు ప్రారంభం

## వినియోగించుకోవాలన్న జోనల్ మేనేజర్ రామ్మోహన్.



**అక్షర విజేత తల్లాడ :** తల్లాడ పట్టణ కేంద్రంలో రెండు మండలాల స్థాయి సన్ డైరెక్ట్ కేబుల్ సేవలు శుక్రవారం ప్రారంభించారు. స్థానిక పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఎదురుగా బ్యాంక్ పక్కనగల భవనంలో జల్ది మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లాడ ఏన్మార్ రెండు మండల స్థాయి సన్ డైరెక్ట్ సర్వీస్ కేంద్రాన్ని శుక్రవారం ఆధ్వర్యంలో ఫాదర్ మాథ్యూ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డైరెక్ట్ జోనల్ మేనేజర్ రామ్మోహన్ మాట్లాడుతూ సన్ డైరెక్ట్ సేవలు వినియోగదారులకు మరింత దగ్గరగా తీసుకురావడం జరిగిందని ఏలాంటి సమస్యలు ఉన్న తల్లాడ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఎదురుగా సర్వీస్ కేంద్రాన్ని సంప్రదించి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రెండు మండలానికి సంబంధించిన డీలర్ జల్ది మహేష్ మీకు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఈ నరేష్, రెండు మండలాల టెక్నీషియన్స్, డీలర్స్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# దుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం

**అక్షర విజేత. ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** తిర్యాణి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆసిఫాబాద్ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అంతరం తిర్యాని గౌడ సంఘం ఆధ్వర్యంలో వారితోపాటు తిర్యాని తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వేముల మల్లేష్, లను శాలువాలతో ఘనంగా సత్కారాన్ని నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన జువ్వాజీ అనిల్ గౌడ్- జ్యోతి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండల ప్రజలు వివిధ పార్టీల నాయకులు గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# స్కందమాతగా బాల త్రిపుర సుందరి





**అక్షర విజేత :** పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం బాలా త్రిపుర సుందరి పీఠం లో అమ్మవారిని శుక్రవారం స్కందమాతగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. నిర్వాహకులు గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ స్కందమాతను సంతాన ప్రదాతగా భావిస్తారని వంశం నిలబడాలంటే కందమాతను అక్షించాలని తెలియజేశారు. పీఠంలో ప్రతినిత్యం చింది హెూమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయంలోని విశ్వేశ్వర స్వామికి ప్రతిరోజు ఏకాదశ రుద్రాభిషేకం చేస్తున్నారు. 29వ తేదీ ఆదివారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉన్న మేధా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పీఠం ప్రతినిధులు కృష్ణ సందీప్, శశి కుమార్ శర్మ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.


# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**అక్షర విజేత, గణపురం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు.కాగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ నాయకులకు ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూజర్నలిస్టులు ప్రజలకు,ప్రభుత్వానికి వారదిగా ఉంటూ పనిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, అవినీతి అక్రమాలను వెలికి తీయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా వార్తలు రాయాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రటరీలు సుంకరి శ్రీధర్, తూటీచర్ల దుర్గయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బండి కమలాకర్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు ఉన్నారు.

# నాగర్గూడ వాగు విపత్తు





**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలంలోని నాగర్గూడ వాగు వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా పొంగిపొర్లి పరిసర గ్రామాలను ముంచెత్తుతోంది. వాగు నీరు పొలాల్లోకి ప్రవహించడంతో వరి, మక్కజొన్న, కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రైతులు మొత్తం సీజన్ కష్టపడి వేసిన పంటలు నాశనం కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు వద్ద ఏర్పడిన డాటం, రాకపోవడం సమస్యలను తొలగించకపోతే పరిస్థితి మరింత విషమించవచ్చని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల పెరుగుదలతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు, ఇరిగేషన్ శాఖ స్పందించి వాగు పై అడ్డంకులను తొలగించాలని, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విజయదశమి శమీ పూజల్లో పాల్గొనండి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అక్టోబర్ 2 గురువారం విజయదశమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో జరుగు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు, గుంట కండ్ల జగదీశ్ రెడ్డి కి శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి మురళీధర్, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, బెలిదే అశోక్, తాళ్లపల్లి రామయ్య, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం లు కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది....

# మీ విజయం రాష్ట్రానికే గర్వకారణం - శాప్ చైర్మన్ రవి నాయుడు



కొరియాలో ఈనెల 13 నుంచి 23 వరకు జరిగిన 9 వ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో భారత్ జట్టు నాలుగు కాంస్య పథకాలు కైవసం చేసుకోవడం రాష్ట్రానికే గర్వకారణం అని శాప్ ఛైర్మన్ రవి నాయుడు అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడకు చెందిన ఎన్. అనూష భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి మిక్స్ విభాగంలో కాంస్య పథకం సాధించిన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు . మీరు సాధించిన ఈ విజయం రాష్ట్రానికే కాకుండా యావత్ దేశానికి ఆదర్శంగా ఉంటుందని అనూషను అభినందించారు. శాప్ నుండి ఆమెకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని అనూషకు అభినందనలు తెలియజేశారు.

# మన జాతి మన భవిష్యత్తు
# కొరకై తరలి రండి మానుకోట



**అక్షరవిజేత మహబూబాబాద్ :** ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తీసివేయాలని కుట్రలు తిప్పికొట్టేందుకు28న మానుకోటలో నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ సభకు ట్రైబల్ జర్నలిస్టులు భారీగా తరలిరావాలని ట్రైబల్ సీనియర్ జర్నలిస్టులు లావుడియా రాము నాయక్,టిటిడబ్ల్యూజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ చందు నాయక్ పిలుపునిచ్చారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం ట్రైబల్ జర్నలిస్టులు,సేవాలాల్ సేన సంఘంతో కలిసి అభివాదం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రమని నమ్ముకుని జీవిస్తున్న లంబాడి జాతి పై కొందరు రాజకీయ దురుద్దేశం కోసం కావాలని విషం చిమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.లంబాడీల ఆత్మగౌరవాణి వంచిస్తే ఎలాంటి వారికైనా తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.రిజర్వేషన్ ఫలాలు అనేది రాజ్యాంగ బంధంగా అందరికీ చెందాల్సిన అవసరం ఉందన్నారు.రిజర్వేషన్లు ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు.తక్షణమే హైకోర్టులో వేసిన పిటిషన్ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆదివాసి లంబాడ తెగల మధ్య చిచ్చు పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మార్చుకోవాలని అన్నారు.ఏ కులం కులాలు వేరైనా రిజర్వేషన్లు పొందడానికి అందరూ ఒక్కటిగా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు.అన్నదమ్ముల కలుచుండి రాజ్యాంగ ఫలాలను పొందాలన్నారు.ఎస్టీ తెగల్లో ఉన్న 33తెగలు కలిసి ఉన్నామని అలాగే కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీటీడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షుడు లావుడియా మనోహర్,జిల్లా సంయుక్త కార్యదర్శి మాలోత్ సీతారాం నాయక్,జిల్లా కోశాధికారి భూక్య నరేందర్,ట్రైబల్ సీనియర్ జర్నలిస్టు తేజావత్ రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు

## పెద్దనాపల్లిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం



**అక్షర విజేత, ప్రత్తిపాడు :** రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని కూటమి శ్రేణులు అన్నారు.ఈసందర్భంగా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి సూచనలతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభయాన్, కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు పలు రకాల ఉచిత వైద్య పరీక్షలు అందించారు.ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమము ఏర్పాటు చేశారని తెలిపారు. మహిళలలుకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమ్యాహం,నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్, మొదలగు వ్యాధులకు డాక్టర్ బి రాంబాబు నాయక్, కె స్నేహాల్ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు.అవసరమగు మందులను రోగులకు అందించారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి, నాయకులు సుంకర సత్యనారాయణ,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శెట్టి చిన్న, బుద్ధ ఈశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు.వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు,ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కు నివాళ్లు
## అర్పించిన మున్సిపల్ అధికారులు సిబ్బంది



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రాభూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనితచాకలి ఐలమ్మ అని ఆమె స్ఫూర్తి ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నది అని మున్సిపల్ డి.ఇ.సత్యారావు అన్నారు.ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, అర్వో కళ్యాణి,సీనియర్ అస్సిటెంట్లు జాన్పటి నాగయ్య,సంగు.మాధవి,జె ఏ ఓ సంగీత మాధురి ,టిఓ రాజు రెడ్డి,యండి గౌసుద్దీన్ ,ఎస్.ఎస్.ఆర్ .ప్రసాద్ , మనోజ్ ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు .

## పొంగి పొర్లుతున్న పైల్వాన్ చెరువు



**అక్షరవిజేత,షాబాద్ :** షాబాద్ మండలంలోని షాబాద్ గ్రామంలో పైల్వాన్ చెరువు వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆలుగు పొంగిపొల్తుంది. చెరువు నీరు సమీప పొలాల్లోకి చేరడంతో రైతులు పంట నష్టంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పొలాల్లోని వరి, మక్కజొన్న, కూరగాయల పంటలు పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. చెరువు వద్ద ఏర్పడిన డాటం, రాకపోవడం సమస్యలు పరిష్కరించకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. వాగు నిల్వ, పొరపాటు కారణంగా చెరువు పరిధిలో దోమలు పెరగడం, నీటి తగ్గుదలతో ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. రైతులు తమ శ్రమతో సాగించిన పంటల మొత్తం నష్టం చాకచక్యంగా ఎదుర్కోవాల్సి వస్తున్న పరిస్థితి భయంకరమని పేర్కొన్నారు. స్థానికులు, పంచాయతీ అధికారులు, ఇరిగేషన్ శాఖ తక్షణమే స్పందించి చెరువు పై అడ్డంకులను తొలగించి, సమీప పంటలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అదనంగా, చెరువు పరిధిలో నీటి ప్రవాహం సక్రమంగా ఉండేలా దీర్ఘకాలిక మేము నిర్వహణ, అవసరమైన గేట్లు, నిదాన తలంపులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. గ్రామస్థులు చల్లని వర్షాల తర్వాత కూడా చెరువు నీటి పరిస్థితిపై కట్టుబడి ఉండాలని, ఎటువంటి అనుకోని పరిస్థితులు తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.చెరువు వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా ఆలుగు పొంగిపొల్తుంది. చెరువు నీరు సమీప పొలాల్లోకి చేరడంతో రైతులు పంట నష్టంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పొలాల్లోని వరి, మక్కజొన్న, కూరగాయల పంటలు పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. చెరువు వద్ద ఏర్పడిన డాటం, రాకపోవడం సమస్యలు పరిష్కరించకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. వాగు నిల్వ, పొరపాటు కారణంగా చెరువు పరిధిలో దోమలు పెరగడం, నీటి తగ్గుదలతో ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. రైతులు తమ శ్రమతో సాగించిన పంటల మొత్తం నష్టం చాకచక్యంగా ఎదుర్కోవాల్సి వస్తున్న పరిస్థితి భయంకరమని పేర్కొన్నారు. స్థానికులు, పంచాయతీ అధికారులు, ఇరిగేషన్ శాఖ తక్షణమే స్పందించి చెరువు పై అడ్డంకులను తొలగించి, సమీప పంటలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అదనంగా, చెరువు పరిధిలో నీటి ప్రవాహం సక్రమంగా ఉండేలా దీర్ఘకాలిక మేము నిర్వహణ, అవసరమైన గేట్లు, నిదాన తలంపులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. గ్రామస్థులు చల్లని వర్షాల తర్వాత కూడా చెరువు నీటి పరిస్థితిపై కట్టుబడి ఉండాలని, ఎటువంటి అనుకోని పరిస్థితులు తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా శ్రీ విజయ
## దుర్గా అమ్మవారి దసరా వేడుకలు



**అక్షర విజేత రౌతులపూడి :** ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం పల్లపు సావరం గ్రామ సర్పంచ్ నందమూరి రాజా పర్యవేక్షణ లో ఆలయ అర్చకులు ఆకొండి వెంకట శాస్త్రి ఆధ్వర్యంలో పల్లపు సావరం లో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గా అమ్మవారి దసరా వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి .ఇందులో భాగంగా ఈ రోజు మహలక్ష్మి అలంకరణ పురస్కరించుకుని పల్లపు సావరం గ్రామానికి చెందిన అమ్మ భక్తుడు సిద్దాబత్తుల శ్రీను అమ్మవారికి సుమారు లక్ష యాభై వేల రూపాయల తో అమ్మవారికి అలంకరణ చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అమ్మవారికి నిత్యం కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.కావున భక్తులు అందరూ అమ్మవారి కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మ దయకు పాత్రులు కాగలరు అని తెలిపారు.

# పరిశోధన ఆవిష్కరణలు కీలకం



శశి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నరేంద్ర కృష్ణ



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** ఆధునిక సమాజంలో ఎదుర్కొంటున్న పర్యావరణ అమ్మాయి సమస్యలకు సుస్థిర సాంకేతిక పరిజ్ఞానాలు పరిశోధన ఆవిష్కరణలు కీలకమని శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ పేర్కొన్నారు. కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన సోషియల్ అండ్ సస్టైనబుల్ ఇన్నోవేషన్స్ ఇన్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ (%బూూఋజు% 25) రెండవ అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైట్ మరియు హెల్ప్ యూనివర్సిటీ (మలేషియా) ల మధ్య అకాడమీ కలయిక, పరిశోధన సహకారం, అధ్యాపకులు, విద్యార్థులు మార్పిడి కార్యక్రమాలపై ఇరువురి మధ్య ఒప్పందం మిగిలింది. సదస్సులో జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు మలేషియా యూనివర్సిటీ కే బన్సాన్ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ మామూల్ రియాజ్, యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ హుస్సేన్ షరీఫ్, మలేషియా హెల్ప్ యూనివర్సిటీ నుంచి సెల్లప్పన్ పళనియప్పన్, మలేషియా యూసీ ఎస్టీ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఘ స్సన్ సలెహ్ హుస్సేన్ ఆల్ దబ్బాని, విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ వజీర్ ముహమ్మద్, అమరావతి బిట్టు నుంచి ప్రొఫెసర్ డాక్టర్ సచిన్ నందన్ మొ బాంటి, త్రిచి నీట్ నుంచి డాక్టర్ వినయ్ రాజ్ పాల్గొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే సదస్సులో ప్రముఖ వక్తల ప్రసంగాలు సాంకేతిక శాస్త్రం అంటే సాంకేతిక తో పాటు పరిశోధన పత్రాలు కూడా సమర్పిస్తారు. ఈ సదస్సులో సమర్పించిన పత్రాలు స్ప్రింగర్ నేచర్ పబ్లికేషన్ భాగస్వామ్యంతో ప్రచురించబడతాయి. సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ కళాశాల యాజమాన్యం , నిరసన కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.

# సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్

### పోలీస్ రోల్ కాల్ సమయానికి సమర్థవంతంగా నిర్వహించాలి
### విధుల నిర్వహణపై క్లారిటీ, టీం వర్క్ ఉండాలి
### బాధితులకు విలువైన సేవలు అందిస్తేనే పోలీస్ శాఖ పై నమ్మకం పెరుగుతుంది
### సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్





**అక్షరవిజేత,సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఉన్న ఫిర్యాదుదారులతో మాట్లాడి పోలీసు సేవల గురించి, సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణం పరిశీలించి పిటీషన్ మేనేజ్మెంట్, రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేశారు ఫిర్యాదుదారుల యొక్క వివరాలను పరిశీలించి రికార్డ్స్ ను సక్రమంగా నిర్వహించాలని బాధితులకు విలువైన సేవలు అందిస్తేనే పోలీస్ శాఖ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. విధుల నిర్వహణపై సిబ్బందికి రోల్ క్లారిటీ వచ్చే విధంగా ప్రతిరోజు ఉదయం రోల్ కాల్ సమర్థవంతంగా నిర్వహించాలని విధుల నిర్వహణను శాంతిభద్రత పరిస్థితులను సిబ్బందికి వివరించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ కలిసి టీం వర్క్ చేయాలని సూచించారు. అనంతరం పట్టణ పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్ఫోర్స్మెంట్ వర్క్, వాహనాల తనిఖీలు ప్రణాళిక ప్రకారం పటిష్టంగా చేయాలని పట్టణ ఇన్స్పెక్టర్, ఎస్ఐ లకు సూచించారు. కేసుల నమోదు, దర్యాప్తు, పెండింగ్ ఉండకుండా పని చేయాలి, పట్టణంలో సమస్యాత్మక ప్రాంతాల, అనుమానాస్పద ప్రదేశాల్లో ఆకస్మిక రైడ్స్ చేయాలని ఆదేశించారు. బహిరంగంగా మద్యం సేవించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు పునరుద్ధరించడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు రోడ్డు వెంట ఆక్రమించి ఉన్న వ్యాపారులను సర్దుబాటు చేయాలని ఆదేశించారు. రాత్రి సమయంలో ఎక్కడ కూడా ఆకతాయిలు సంచరించకుండా నిరంతరం నిఘా ఉంచి పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. బ్లూ కోట్స్, డయల్ 100 సిబ్బంది, పెట్రో కార్ సిబ్బంది సంఘటన స్థలాలకు త్వరగా చేరుకునేలా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, పోలీస్ స్టేషన్ ఎస్ఐలు ఏడుకొండలు, మహేందరనాథ్, శివతేజ, సురేష్, సిబ్బంది ఉన్నారు

# శ్రీ మహా లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన శ్రీ సంతోషిమాత







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఐదవ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాత అమ్మవారు శ్రీ మహా లక్ష్మీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహా లక్ష్మీదేవి అలంకరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. శుక్రవారం పురస్కరించుకొని ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం , గోపూజ,అమ్మవారికి పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చండీ హోమం, రుద్ర హోమం తో పాటు బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశము గుప్తా బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్తా మల్లి కార్జున్,ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, బేలిదే అశోకు, తాళ్ళపల్లి రామయ్య దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మ0డ్లపల్లి దేవిదత్తు, మహంకాళి ఉపేందర్, చింతా వెంకన్న, నూకా ముత్యాలమ్మ, బ్రాహ్మణుల పల్లి నాగమణి, శోభ,కక్కిరేణి పద్మ, గాయం శ్రీదేవి, పాటి వనజ, కర్నాటి సూర్య కళ,కంచర్ల లీల, యాస లక్ష్మీ, అశోక లక్ష్మి,భక్తులు మనసాని రామమూర్తి,వాసా కృష్ణ, రాచర్ల కమలాకర్, నూక రవిశంకర్, బ్రాహ్మ0డ్లపల్లి శివప్రసాద్, అలంకరణ దాతలు కొత్తా ఆంజనేయులు,మిరియాల పవన్,రేపాల కరుణాకర్ , దేవరశెట్టి సత్యనారాయణ,బత్తుల కౌసల్య, శ్రీకాకో ళపు రంగయ్య,తెడ్ల పల్లవి, ముదిరెడ్డి ప్రభావతి , గుడుగుంట్ల శోభ, యా మాపద్మజ,భవాని,శివ పార్వతి,కావ్య, రజని,ఓరుగంటి కనకరత్నం, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు ఏకధాటిగా భారీ వర్షాలు






ఉధృతంగా ప్రవహిస్తున్న కగ్న నది



**పక్షుల విజేత, తాండూరు :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ వికారాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో నిన్న రాత్రి నుండి కుండపోత వర్షం కురుస్తుంది. ఎగువ భాగంలో కురుస్తున్న భారీ వర్షానికి వరద నీరు పోటెత్తడంతో తాండూరు ప్రాంతంలోని కాగ్నా నది ఉగ్రరూపం దాల్చింది. ఈరోజు ఉదయం కాగ్నా నది పాత బ్రిడ్జి మట్టం వరద నీరు ప్రవహించగా.. అది సాయంత్రానికి పైభాగం నుండి భారీగా వరద నీరు రావడంతో నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో కాగ్నా నది పరివాహక ప్రాంతంలోని పంట పొలాలు చెరువుల ను తలపిస్తున్నాయి. ఇదిలా ఉండగా కాగ్నా నది ఉగ్రరూపం తో తాండూరు మండలం వీర్ శెట్టిపల్లి గ్రామం చుట్టూ నది బ్రిడ్జి పై నుండి భారీగా ప్రవహించడంతో ఆ గ్రామం జలదిబ్బందుల్లో చిక్కుకుంది.దింతో గ్రామంతో బాహ్య ప్రపంచానికి సంబంధాలు తెగిపోయాయి. మరోవైపు తాండూర్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే దారిలో వాగులు వంకలు అన్ని పొంగిపొర్లడంతో మిగతా ప్రాంతాల నుండి తాండూరుకు రాకపోకలు నిలిచిపోయాయి. కోకట్, ఐ నెల్లి, గోనూర్, గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. మరోవైపు పంట పొలాలు కూడా నీటి లో మునిగాయి. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలర్ట్ తో ప్రభుత్వ యంత్రాంగాలైన రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు కింది స్థాయిలో తమ యంత్రాంగాలను అలర్ట్ చేశాయి. తాండూరు ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితి పై స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నగరం నుండి పోలీస్,రెవెన్యూ, మున్సిపల్ ఉన్నతాధికారుల కు ఫోన్ ద్వారా ఆరా తీసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ముఖ్యంగా పొంగిపొర్లుతున్న వాగులు వంకల వద్ద పోలీస్ శాఖ తమ సిబ్బందితో బ్రిడ్జిల వద్ద పహారా కాస్తుంది. అత్యవసరమైతే తప్ప బయటికి రాదని పోలీస్ శాఖ ప్రజలకు సూచనలు జారీ చేసింది.

# అక్రమ ఇసుక రవాణా





నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లతో ఇసుక వ్యాపారం



**అక్షరవిజేత,రాయికల్ :** అక్రమ ఇసుక రవాణా ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా గోదావరి నది పరివాహక ప్రాంతం నుండి రవాణా సాగుతుంది. రాయికల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో బైపాస్ రోడ్ వెంబడి నెంబర్ ప్లేట్ లేని రెండు ట్రాక్టర్లుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఆరా తీస్తే రోడ్డు డివైడర్ నిర్మాణ పనుల కోసం ఇసుక తీసుకొస్తున్నామని, కావాలంటే కాంట్రాక్టర్తో మాట్లాడండని, ఫొటోలు ఎలా తీస్తారని పొంతన లేని సమాధానాలు? ఈ వ్యవహారంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దర్జాగా యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా బహిరంగంగా సాగడం ఆశ్చర్యకరమని స్థానికులు వాపోతున్నారు.ఈ విషయాన్ని తహసీల్దార్ నాగార్జున దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందిస్తూ ఎ "నెంబర్ ప్లేట్ లేని వాహనాల్లో, అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పాత కార్లపై జీఎస్టీ..

## తరుగుదల అనంతర నికర విలువ కంటే అధిక ధరకు విక్రయిస్తేనే..



న్యూఢిల్లీ: పాత లేదా వాడిన కార్లను విక్రయించే సందర్భంలో ఆర్జించిన లాభంపైనే జీఎసటీ వర్తిస్తుం దని పన్ను నిపుణులు చెబుతున్నారు. అంటే, వాహన ధరలో తరుగుదల సర్దుబాటు అనంతర నికర విలువ కంటే అధిక మొత్తానికి విక్రయించగా ఆర్జించిన లాభంపై జీఎసటీ చెల్లించాల్సి ఉంటుంది. పాత లేదా వాడిన వాహనాల (ఎలక్ట్రిక్ వెహికిల్స్ సహా) విక్రయాలపై ఇకపై ఏకరీతిగా 18 శాతం జీఎసటీ విధించాలని గత శనివారం సమావేశమైన జీఎసటీ మండలి నిర్ణయించింది. ఆదాయం పన్ను చట్టం 1961లో సెక్షన్ 32 కింద తరుగుదలను క్లెయిమ్ చేసుకున్న రిజిస్టర్డ్ వ్యక్తులు లేదా విక్రేతలకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఒకవేళ ఒక వ్యక్తి మరో వ్యక్తికి పాత కారును విక్రయించిన సందర్భంలో మాత్రం జీఎసటీ వర్తించదు. కొన్ని ఉదాహరణలను పరిశీలిద్దాం..రిజిస్టర్డ్ వ్యక్తి లేదా విక్రేత ఎవరికైనా తన వాహనాన్ని రూ.15 లక్షలకు విక్రయించాడని అనుకుందాం. ఆ వాహనం అసలు ఖరీదు రూ.20 లక్షలు. కాగా, ఇప్పటికే కారుపై రూ.8 లక్షల తరుగుదలను క్లెయిమ్ చేశాడనుకుంటే, నికర విలువ రూ.12 లక్షలు అవుతుంది. ఈ సందర్భంలో వాహన విక్రయ ధర (రూ.15 లక్షలు), తరుగుదల అనంతరం నికర విలువ (రూ.12 లక్షలు) మధ్య వ్యత్యాసం రూ.3 లక్షలపై 18 శాతం జీఎసటీ చెల్లించాల్సి ఉంటుంది.రిజిస్టర్డ్ వ్యక్తి లేదా విక్రేత రూ.20 లక్షల కారుపై ఇప్పటికే రూ.8 లక్షల తరుగుదల క్లెయిమ్ చేసుకోగా రూ.12 లక్షల నికర విలువ చేసే కారును రూ.10 లక్షలకే విక్రయించాడనుకుంటే, ఈ సందర్భంలో నికర విలువ కంటే విక్రయ ధర తక్కువగా ఉంది కాబట్టి ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

# గుడ్ న్యూస్.. నేటి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..

ఈ ఏడాది నవంబర్ నెలలో తులం రూ.84 వేలుగా ఆల్ టైమ్ రికార్డ్ నెలకొల్పిన పసిడి ధరలు కొన్ని రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. 25 డిసెంబర్ 2024న 22 క్యారెట్ల పసిడి ధర రూ.70,890 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,340 గా ఉంది. అయితే ధరలు తగ్గేందుకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ ధర పుంజుకుంది. ప్రస్తుతం డాలర్ రూ.85 వద్ద ట్రేడ్ అవుతోంది. దీంతో అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వ్యాల్యూ పెరిగింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు బాండ్ మార్కెట్ వైపు మ్నొగ్గుచూపడంతో బంగారం ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. మరోవైపు అమెరికా నూతన అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా గోల్డ్ మార్కెట్ పడిపోతూ వస్తోంది. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణాత్మకమైన నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇది కూడా బంగారం ధరలు పడిపోయేందుకు తోడైంది.

దేశవ్యాప్తంగా బంగారం, వెండి ధరలు ఇవే..

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో నేడు 22 క్యారెట్ల తులం బంగారం ధర గ్రాముకు రూ.10 తగ్గి రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల ధర గ్రాముకు రూ.10 తగ్గి రూ. 77,340 గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 71,040 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.77,490 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.77,340 గా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల పసిడి ధర రూ. 70,890 ఉండగా, 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.77,340 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.70,890 ఉండగా, 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ. 77,340 గా ఉంది.కాగా, దేశవ్యాప్తంగా వెండి ధరలు సైతం కొన్ని రోజులుగా తగ్గుతూ వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిన్నటి ధరతో పోలిస్తే కిలోకు రూ.100 తగ్గి రూ.98,800 వద్ద వెండి ట్రేడ్ అవుతోంది. ఢిల్లీలో కిలో వెండి రూ.98,800 ఉండగా, చెన్నైలో రూ.98,800, కోల్‌కతాలో రూ.91,300 గా ఉంది. అలాగే ఆర్థిక రాజధాని ముంబైలో రూ.91,300 వద్ద కొనసాగుతోంది.

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు..

# ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

గతవారం భారీ నష్టాలకు సోమవారం బ్రేకులు వేసి లాభాల బాట పట్టిన దేశీయ సూచీలు మంగళవారం తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. లాభనష్టాలతో దోబూచులాడాయి. ఆటో, ఎఫ్ఎమ్‌సీజీ రంగాలు రాణించినప్పటికీ, మెటల్ స్టాక్స్ నష్టాల్లో ఉండడంతో సెన్సెక్స్ ఒడిదుడుకులు ఎదుర్కొంది. చివరకు ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలను ఆర్జించింది. సోమవారం ముగింపు (78, 540)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ కొద్దిసేపటికే నష్టాలోకి జారుకుంది. 150 పాయంట్లకు పైగా నష్టపోయి 78, 397 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత లాభాల్లోకి వచ్చి ఒక దశలో 300 పాయింట్లకు పైగా లాభపడి 78, 877 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలవడంతో కాస్త ఒడిదుడుకులకు లోనైంది. చివరకు 67 పాయింట్ల స్వల్ప నష్టంతో 78, 472 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 15 పాయింట్ల లాభంతో రోజును ప్రారంభించింది. చివరకు 25 పాయింట్ల నష్టంతో 23, 727 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో ఆర్బీఎల్ బ్యాంక్, బయోకాన్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, హిందుస్తాన్ కాపర్, టాటా కెమికల్స్ షేర్లు లాభాలు అందుకున్నాయి. పీబీ ఫిన్‌టెక్, మాక్రోటెక్ డెవలపర్స్, సైమన్స్, దాల్మియా భారత్ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 35 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 84 పాయింట్లు నష్టపోయింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.20గా ఉంది.

## ఇన్సూరెన్స్.. క్లెయిమ్ తిరస్కరణ తక్కువగా ఉన్న కంపెనీ ఇదే!

అత్యవసర సందర్భాల్లో ఆర్థిక ఆలంబన కోసం అనేక మంది ఇన్సూరెన్స్ తీసుకుంటారు. చేతిలో సొమ్ము ఖర్చు కాకూడదని జాగ్రత్త పడతారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ సంస్థ తమను అత్యవసర సందర్భాల్లో ఆదుకుంటుందన్న నమ్మకంతో ప్రీమియంలు కడుతుంటారు. కానీ, పాలసీకొనుగోరుదారులు చేసే ప్రతి క్లెయిమ్‌ను ఇన్సూరెన్స్ సంస్థలు అంగీకరించవు. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ కంపెనీల క్లెయిమ్‌ల తిరస్కరణ శాతాలను వివరిస్తూ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐబీఏఐ) తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది ఈ నివేదిక ప్రకారం, క్లెయిమ్ టూ సెటిల్మెంట్ రేషియో (మొత్తం క్లెయిమ్స్‌లో ఎన్నింటికి సంస్థ డబ్బులు చెల్లించిందనే నిష్పత్తి) 2022-23 ఆర్థిక సంవత్సరంలో 86 శాతంగా ఉంది. అంతుకుముందు ఏడాదితో పోలిస్తే ఒక శాతం తగ్గింది. ఇక జనరల్ ఇన్సూరెన్స్ కేటగిరీలో మొత్తం కేసుల్లో క్లెయిమ్ తిరస్కరణ రేటు 6 శాతం పెరిగింది. మోటార్, హెల్త్, ఫైర్, మెరీన్ కార్గో ఇన్సూరెన్సులు జనరల్ ఇన్సూరెన్స్ కేటగిరీలోకి వస్తాయన్న విషయం తెలిసిందే. ప్రభుత్వ ఇన్సూరెన్స్ సంస్థ న్యూ ఇండియా ఎసూరెన్స్‌లో క్లెయిమ్ తిరస్కరణ శాతం అత్యంత తక్కువగా కేవలం 0.2 శాతం ఉన్నట్టు ఈ నివేదిక వెల్లడించింది. తిరస్కరణ రేటు తక్కువగా ఉన్న భారీ ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థల్లో హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, ఫ్యూచర్ జనరాలీ, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్, శ్రీరామ్ వంటివి ముందంజలో ఉన్నాయి.

ఏపీ, తెలంగాణ ఎంఎస్ఎంఈలపై దృష్టి

ఇన్సూరెన్స్ కంపెనీలు తమ క్లెయిమ్ సెటిల్మెంట్లు, తిరస్కరణల సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఐఆర్‌డీఏ నిబంధన విధించింది. ఈ సమాచారం ఆధారంగా ఐబీఏఐ తాజా నివేదిక విడుదల చేసింది. పాలసీ హోల్డర్స్ హ్యాండ్‌బుక్ పేరిట విడుదల చేసిన ఈ నివేదికలో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను నాలుగు రకాలుగా వర్గీకరించారు. ప్రభుత్వ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు, భారీ ప్రైవేటు రంగ సంస్థలు, ఇతర ప్రైవేటు జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు, ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలుగా వర్గీకరణ చేసి వివరాలను పొందుపరిచారు. అయితే, హెల్త్ ఇన్సూరెన్స్ కేటగిరీలో కూడా క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో (95%) అత్యధికంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థగా న్యూ ఇండియా అసూరెన్స్ నిలిచింది. ఇక స్టాండ్ అలోన్ హెల్త్ ఇన్సూరెన్స్ కేటగిరీలో నెం.1 స్థానంలో ఉన్న ఆదిత్య బిర్లా హెల్త్ 95 శాతం సందర్భాల్లో పాలసీ దారులకు డబ్బు చెల్లించింది (సెటిల్మెంట్ రేషియో). 90 శాతం క్లెయిమ్ - సెటిల్మెంట్ రేషియోతో ఇఫ్కో, బజాజ్ అలయాన్జ్ సంస్థలు భారీ ప్రైవేటు రంగ సంస్థల కేటగిరీలో ముందు వరుసలో ఉన్నాయి.

శ్రేయాస్‌కు మహా కుంభ మేళా ప్రకటనల హక్కులు

అయితే, హెల్త్‌ఇన్సూరెన్స్ రంగానికి సంబంధించి గ్రూప్ (కార్పొరేట్), వ్యక్తిగత పాలసీలను కలిపి ఈ సెటిల్మెంట్ రేషియోల డాటాను లెక్కించారు. దీనిపై నిపుణులు పలు ప్రశ్నలు సంధిస్తున్నారు. కార్పొరేట్ సంస్థల్లో ఇచ్చే గ్రూప్ పాలసీల్లో సెటిల్మెంట్ రేషియో ఎప్పటి నుంచో ఎక్కువగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. వ్యక్తిగత హెల్త్ పాలసీల వివరాలను ప్రత్యేకంగా ఎందుకు వెల్లడించట్లేదని, ఎవరి కోసం ఈ సమాచారంపై గోప్యత పాటిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.నిపుణులు చెప్పేదాని ప్రకారం, పాలసీ తీసుకునే సమయంలో తెలిసో తెలియకో తప్పుడు సమాచారం ఇవ్వడం, లేదా అసంపూర్ణ సమాచారం ఇస్తే క్లెయిమ్స్ తిరస్కరణకు గురవుతాయని చెబుతున్నారు. ఇక, ఇన్సూరెన్స్ పాలసీలపై 18 శాతం జీఎస్టీ విధించడంలో ఔచిత్యాన్నీ కొందరు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ మౌలిక వైద్య వసతులు దిగదుడుపుగా ఉన్న నేటి తరుణంలో ఈ స్థాయి జీఎస్టీ ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

# స్పెషల్ 'ఉత్సవ్ ఎఫ్‌డీ' స్కీమ్‌తో 8.10 శాతం వడ్డీ..

# డిసెంబర్ 31 గడువు.. రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది?




ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐడీబీఐ బ్యాంక్ తమ కస్టమర్లకు అధిక వడ్డీ అందించేందుకు ఉత్సవ్ ఎఫ్‌డీ స్కీమ్ తీసుకొచ్చింది. ప్రత్యేక టెన్యూర్లపై గరిష్ఠ వడ్డీ రేట్లు కల్పిస్తోంది. అయితే, ఈ స్పెషల్ ఉత్సవ్ ఎఫ్‌డీ పథకాల గడువు డిసెంబర్ 31, 2024తో ముగియనుంది. 8.10 శాతం వడ్డీ కావాలనుకునే వారు ఆలోపు బుక్ చేసుకోవచ్చు. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసుకుందాం.మీరు మంచి వడ్డీ రేట్లు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం చూస్తున్నట్లయితే మీకు ఇంకో వారం రోజులే అవకాశం ఉంది. భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఐడీబీఐ బ్యాంక్ ఉత్సవ్ ఎఫ్‌డీ పేరుతో తీసుకొచ్చిన స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్స్ గడువు డిసెంబర్ 31, 2024తో ముగుస్తున్నాయి. ఈ స్పెషల్ ఎఫ్‌డీల ద్వారా జనరల్ కస్టమర్లతో పాటు సీనియర్ సిటిజన్లకు అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది. మరి ఆ స్కీమ్స్ గురించి ఇప్పుడే మనం తెలుసుకుందాం.

**ఐడీబీఐ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీ వివరాలు..**

ఐడీబీఐ బ్యాంక్ ఉత్సవ్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వివిధ టెన్యూర్లు కలిగి ఉంటుంది. 300 రోజులు, 375 రోజులు, 444 రోజులు, 700 రోజులు మెచ్యూరిటీ కాల వ్యవధులతో వస్తున్నాయి. ఈ స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేసేందుకు గడువు డిసెంబర్ 31, 2024తో ముగుస్తుంది.

**జనరల్ కస్టమర్లకు వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి..**

**300 రోజులకు 7.05 శాతం**
**375 రోజులకు 7.25 శాతం**
**444 రోజులకు 7.35 శాతం**
**700 రోజులకు 7.20 శాతం**

**సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేట్లు ఇలా ఉన్నాయి**

**300 రోజులకు 7.55 శాతం వడ్డీ**
**375 రోజులకు 7.75 శాతం వడ్డీ**
**444 రోజులకు 7.85 శాతం వడ్డీ**
**700 రోజులకు 7.70 శాతం వడ్డీ**

**గరిష్ఠ వడ్డీ రేటుపై రూ.5 లక్షలకు ఎవరికి ఎంతొస్తుంది?**

సూపర్ సీనియర్ సిటిజన్లకు ఆయా టెన్యూర్లపై 0.15 శాతం ఎక్కువ వడ్డీ లభిస్తుంది. అంటే 555 రోజుల టెన్యూర్ పై 8.10 శాతం వడ్డీ లభిస్తోంది. జనరల్ కస్టమర్లకు 444 రోజులపై 7.35 శాతం వడ్డీ లభిస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 5,44,500 వరకు వస్తాయి. అలాగే సూపర్ సీనియర్లకు అయితే 555 రోజులపై 8.10 శాతం వడ్డీ లభిస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 5,61,800 వస్తాయి.

# హెచ్‌డీఎఫ్‌సీ స్కీమ్.. రూ. 10 వేల సిప్‌తో ఇలా చేతికి

# రూ. 8.83 కోట్లు.. కనీసం రూ. 100 ఇన్వెస్ట్ చేస్తే చాలు!

హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ కీలక ప్రకటన చేసింది. తన టాప్ 100 ఫండ్ పేరును మార్చేసింది. ఇప్పుడు అది హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్ ఫండ్‌గా మారుతుందని స్పష్టం చేసింది. వచ్చే సంవత్సరం నుంచి ఇది అమలవుతుందని వెల్లడించింది. లాంగ్ టర్మ్ క్యాపిటల్ కోసం.. లార్జ్ క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తుందని.. అందుకే పేరు మార్చినట్లు తెలిపింది. ఈ స్కీం పూర్తి వివరాలు తెలుసుకుందాం.మ్యూచువల్ ఫండ్లలో లాంగ్ రన్‌లో మంచి రిటర్న్స్ వస్తాయన్న అంచనాతో చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇక్కడ కాంపౌండింగ్ ఎఫెక్ట్ కారణంగా మంచి లాభాలు వస్తాయి. ఆరంభ సంవత్సరాల్లో పెద్దగా రిటర్న్స్ రాకపోయినా.. కాలం గడుస్తున్న కొద్దీ లాభాలు పెరుగుతుంటాయి. ఇక్కడ వడ్డీపై వడ్డీ, అసలుపై వడ్డీ వల్ల మంచి రాబడి వస్తుంది. మ్యూచువల్ ఫండ్స్ స్టాక్ మార్కెట్లకు ప్రత్యామ్నాయంగా చెప్పొచ్చు. ఇక్కడ కూడా మన డబ్బుల్ని పరోక్షంగా.. స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడమే. అయితే వేర్వేరు స్టాక్స్‌లో ఒకే ఫండ్ ఇన్వెస్ట్ చేస్తుంది కాబట్టి రిస్క్ కాస్త తగ్గించుకోవచ్చు. ఇప్పుడు మనం హెచ్‌డీఎఫ్‌సీ మ్యూచువల్ ఫండ్ నుంచి ఒక బెస్ట్ స్కీమ్ గురించి తెలుసుకుందాం.అదే హెచ్‌డీఎఫ్‌సీ తాజాగా దీనిపై కీలక ప్రకటన వచ్చింది. ఈ ఫండ్ పేరు హెచ్‌డీఎఫ్‌సీ లార్జ్ క్యాప్ ఫండ్ అని మారుతున్నట్లు ప్రకటించింది. 2025, జనవరి 1 నుంచి ఈ మార్పు నిర్ణయం అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఇప్పటికే దీని గురించి.. యూనిట్ హోల్డర్స్‌కు న ో ట ీ స ు ల ో వెల్లడించింది.హెచ్‌డీఎఫ్‌సీ టాప్ 100 ఫండ్.. అనేది ఒక ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్. ఎక్కువ మొత్తం లార్జ్ క్యాప్ స్టాక్స్‌లోనే పెట్టుబడులు పెడుతుంటుంది. నిఫ్టీ 100 టోటల్ రిటర్న్స్ ఇండెక్స్ ఇక్కడ బెంచ్‌మార్క్ ఇండెక్స్‌గా ఉంది. ఈ ఫండ్ మేనేజర్లుగా రాహుల్ బైజాల్, ధ్రువ్ ముచ్చల్ ఉన్నారు. దీర్ఘకాలంలో మంచి లాభాలు కోరుకునే వారికి ఈ స్కీమ్ సెట్ అవుతుందని చెబుతున్నారు. ఇందులో 80 నుంచి 100 శాతం వరకు ఈక్విటీ, లార్జ్ క్యాప్ కంపెనీస్‌కు చెందిన ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌కు కేటాయించగా.. 0-20 శాతం వరకు ఇతర లార్జ్ క్యాప్ కంపెనీలకు వర్తిస్తుంది. ఇంకా స్వల్ప మొత్తం డెట్ సెక్యూరిటీల్లో, లో కూడా ఉంది.ఈ ఫండ్‌లో కనీసం రూ. 100 నుంచి కూడా ఇన్వెస్ట్ చేయొచ్చు. గరిష్టంగా పరిమితి లేదు. గత ఏడాది వ్యవధిలో ఇది సగటున 13.90 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్యాలెండర్ ఇయర్‌లో 11.75 శాతం వృద్ధి నమోదు చేసింది. ఈ ఫండ్ నికర ఆస్తుల విలువ రూ. 36587.24 కోట్లుగా ఉంది. ఇది నవంబర్ 30 వరకు డేటా ప్రకారం మాత్రమే. ఇక ఈ స్కీమ్ ప్రారంభించిన (1996) సమయంలో నెలకు రూ. 10 వేల సిప్ ప్రారంభించినట్లయితే.. ఇప్పటివరకు అది రూ. 8.83 కోట్లు అయ్యేది. సగటున ఇన్నేళ్లలో 18.75 శాతం రాబడి అందించింది.




# ఈ 2024లో టాప్-5 అగ్రెసివ్ హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్ ఇవే.. 26 శాతం మేర రిటర్న్స్!




ఈ 2024 సంవత్సరంలో అగ్రెసివ్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలో 5 ఫండ్స్ 26 శాతం వరకు రిటర్నులు అందించాయి. తమ ఇన్వెస్టర్లకు మంచి లాభాలు తెచ్చిపెట్టాయి. మరి ఈ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్స్ సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుందాం. మ్యూచువల్ ఫండ్స్‌లో చాలా రకాల స్కీమ్స్ ఉంటాయి. అందులో అగ్రెసివ్ హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్ ఒకటి. ఈ పథకాలు 65-80 శాతం అసెట్స్ ఈక్విటీ, ఈక్విటీ అనుబంధ సాధనాల్లో పెట్టుబడులు పెడుతుంటాయి. మిగిలిన 20-35 శాతం డబ్బులను డెట్ సెక్యూరిటీస్, మనీ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తుంటాయి. ఈ 2024 ఏడాదిలో అత్యధిక రిటర్న్స్ అందించిన టాప్-5 అగ్రెసివ్ హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్కీమ్స్ గరిష్ఠంగా 26 శాతం మేర లాభాలు అందించాయి.

ఇన్వెస్కో ఇండియా అగ్రెసివ్ ఫండ్..

ఈ 2024లో అత్యధిక రిటర్న్స్ అందించి ఇన్వెస్కో ఇండియా అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఫండ్ ఈ ఏడాది 26.26 శాతం రిటర్నులను అందించింది. ఫండ్ సైజ్ 574 కోట్లుగా ఉంది. ఈ స్కీమ్ ఎక్స్‌పెన్స్ రేషియో 2.38 శాతంగా ఉంది. ఈ అగ్రెసివ్ ఫండ్ 65.5 శాతం ఫండ్స్ ఈక్విటీల్లో, 30.19 శాతం డెట్ ఫండ్స్‌లో మిగతా 4.31 శాతం ఇతర సాధనాల్లో పెట్టుబడులుపెడుతోంది. 58 స్టాక్స్ ఈ ఫండ్ పోర్ట్ ఫోలియోలో ఉన్నాయి.

జేఎం అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్

ఈ ఏడాది జేఎం అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్ ఏకంగా 25.86 శాతం లాభాలు అందించి రెండో స్థానంలో నిలిచింది. ఈ ఫండ్ సైజ్ వచ్చి 719.68 కోట్లు. ఎక్స్‌పెన్స్ రేషియో 2.28 శాతంగా ఉండగా.. 74.99 శాతం ఫండ్స్ ఈక్విటీల్లో, 19.12 శాతం డెట్ ఫండ్లలో, 5.89 శాతం ఇతర సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తోంది. ఈ స్కీమ్ పోర్ట్ ఫోలియోలో 48 స్టాక్స్ ఉన్నాయి.

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫండ్..

ఈ 2024లో బ్యాంక్ ఆఫ్ ఇండియా మిడ్ అండ్ స్మాల్ క్యాప్ ఈక్విటీ అండ్ డెట్ ఫండ్ 25.46 శాతం రిటర్న్స్ అందించింది. ఫండ్ సైజ్ 1,053 కోట్లుగా ఉంది. ఎక్స్‌పెన్స్ రేషియో 2.1 శాతంగా ఉండగా.. 73.09 శాతం ఈక్విటీల్లో, 23.95 శాతం డెట్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తోంది. 2.96 శాతం ఇతర మార్గాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. 66 స్టాక్స్ పోర్ట్ ఫోలియోలో ఉన్నాయి.

హెచ్ఎస్ బీసీ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్

ఈ ఏడాది 2024లో హెచ్ఎస్ బీసీ అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్ 23.23 శాతం లాభాలు అందించింది. ఈ ఫండ్ సైజ్ రూ. 5,719 కోట్లుగా ఉంది. ఈ స్కీమ్ ఎక్స్ పెన్స్ రేషియో 1.85 శాతంగా ఉంది. 76.42 శాతం అసెట్స్ ఈక్విటీల్లో, 21.86 శాతం డెట్‌లో, 1.72 శాతం ఇతర సాధనాల్లో పెట్టుబడి పెడుతోంది.

కోటక్ ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్

ఈ సంవత్సరం 2024లో కోటక్ ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ 21.50 శాతం రిటర్న్స్ అందించింది. ఈ ఫండ్ సైజ్ రూ. 6,815 కోట్లుగా ఉంది. ఎక్స్ పెన్స్ రేషియో 1.76 శాతంగా ఉంది. ఈ స్కీమ్ 76.35 శాతం నిధులను ఈక్విటీల్లో, 22.54 శాతం డెట్ ఫండ్లలో, 1.11 శాతం నిధులను ఇతర సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటుంది.ఈ కథనం సమాచారం కోసం మాత్రమే. మ్యూచువల్ ఫండ్లలో మార్కెట్ రిస్క్ ఉంటుంది. ఇన్వెస్ట్ చేసే ముందు నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవడం మంచిది. లేదంటే నష్టపోయే ప్రమాదమూ ఉంటుంది.

# కొత్త ఏడాది ఐటీలో నియామకాల జోరు

**డేటా సైన్స్, ఏఐ నిపుణులదే హవా**

**ద్వితీయ శ్రేణి నగరాల వైపు కంపెనీల చూపు**

**2024లో 7% తగ్గిన నియామకాలు**




ఈ సంవత్సరం (2024) దేశీయ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ (ఐటీ) రంగానికి చేదు అనుభవమే మిగిల్చింది. రాజకీయ, ఆర్థిక అనిశ్చితితో అమెరికా, యూరోపియన్ కంపెనీలు ఐటీ ఖర్చులు తగ్గించేశాయి. దాంతో ఈ దేశాల నుంచి భారత కంపెనీలకు వచ్చే ఐటీ ప్రాజెక్టులు తగ్గిపోయాయి. ఈ దెబ్బతో దేశీయ ఐటీ కంపెనీల్లో గత ఏడాది (2023)తో పోలిస్తే ఈ ఏడాది నియామకాల జోరు 7 శాతం తగ్గింది. ఇది కూడా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఆదుకోబట్టి మాత్రమే సాధ్యమైంది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు జరిగిన ఐటీ కొలువుల నియామకాల్లో 52.6 శాతం వాటా జీసీసీలదే. కొత్త ప్రాజెక్టులు పెద్దగా రాకపోవడంతో ఐటీ కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్లు భారీగా తగ్గించాయి. కొన్ని కంపెనీలైతే ఎంపికైన అభ్యర్థులకు ఇచ్చిన ఆఫర్ లెటర్లనీ ఏదో ఒక పేరుతో వెనక్కి తీసుకున్నాయి. లేదా ఉలుకూ పలుకూ లేకుండా సస్పెన్షన్‌లో పెట్టాయి. దీంతో ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా 2023తో పోలిస్తే ఈ ఏడాది ఫ్రెషర్ల నియామకాలు రెండు నుంచి 15 శాతం మాత్రమే పెంచాయి.

### కొందరికే డిమాండ్

ఈ సంవత్సరం ఐటీ రంగంలో నియామకాలు తగ్గినా కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి డొమైన్స్‌లో పట్టున్న నిపుణులకు మాత్రం మంచి అవకాశాలే లభించాయి. ఈ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగుల నియామకాలు గత ఏడాదితో పోలిస్తే 2024లో 39% పెరిగాయి. ఈ డొమైన్స్‌లో పట్టున్న నిపుణులు దొరక్క చాలా ఐటీ కంపెనీలు ఉన్న ఉద్యోగులకే పెద్దఎత్తున శిక్షణ ఇస్తున్నాయి. ఇక మంచి అనుభవం ఉన్న మధ్య, సీనియర్ స్థాయి ఉద్యోగుల నియామకాలూ గత ఏడాదితో పోలిస్తే 35% పెరిగాయి.

### మారిన కంపెనీల వైఖరి

ఐటీ కంపెనీల వైఖరిలోనూ మార్పు కనిపిస్తోంది. గతంలో ఈ కంపెనీలు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి మెట్రో నగరాలపైనే దృష్టి పెట్టేవి. ఇవే కంపెనీలు ఇప్పుడు ద్వితీయ శ్రేణి నగరాలపైనా దృష్టి పెడుతున్నాయి. ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు స్థానికంగా నిపుణులైన ఉద్యోగులు పుష్కలంగా దొరకడమూ ఇందుకు కారణం. దీంతో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబరు త్రైమాసికంలో ద్వితీయ శ్రేణి నగరాల్లోని ఐటీ కంపెనీల నియామకాలు 48 శాతం పెరిగాయి.

### ఆశలన్నీ 2025పైనే

భారత ఐటీ కంపెనీలకు 2025 సంవత్సరం మాత్రం ఆశావహంగానే కనిపిస్తోంది. అతిపెద్ద మార్కెట్ అయిన అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగియడం, యూరోపియన్ ఆర్థిక వ్యవస్థలు గాడినపడటం ఇందుకు ప్రధాన కారణం. దీంతో వచ్చే జనవరి నుంచి పెద్ద కంపెనీలకు మళ్లీ ప్రాజెక్టుల రాక పెరుగుతుందని టీమ్ లీజ్ ఎడ్‌టెక్ సీఓఓ జైదీప్ కేవల్‌రమణి చెప్పారు. ఆ తర్వాత చిన్న, మధ్య తరహా ఐటీ కంపెనీలకు వచ్చే ప్రాజెక్టులూ పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా. ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఐటీ కంపెనీలు ఇప్పటికే డేటా సైన్స్, ఏఐ, ఎంఎల్ నిపుణుల కోసం అన్వేషణ ప్రారంభించాయి. వ్యాపార అవకాశాలను దొరక పుచ్చుకోవాలంటే ఏఐ వంటి అధునాతన టెక్నాలజీలను వేగంగా అందిపుచ్చుకోక తప్పదని విప్రో చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీఓ) సంధ్యా అరుణ్ చెప్పడం విశేషం.ఈ విషయంలో ఏ మాత్రం వెనకబడ్డా ఐటీ రంగంలో మనగలగడం కష్టమన్నారు. దీంతో ఈ అధునాతన టెక్నాలజీపై పట్టున్న నిపుణుల నియామకాలు గత ఏడాదితో పోలిస్తే 2025లో 30 నుంచి 35 శాతం వరకు పెరుగుతాయని మార్కెట్ వర్గాల అంచనా. ఐటీ పరిశ్రమ మొత్తంగా చూసినా 2025లో నియామకాలు 15 నుంచి 20 శాతం పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com